





నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

ఆదివారం 21 సెప్టెంబర్ 2025

## పువ్వులని పూజించే
# పండుగ "బతుకమ్మ"

**మేజర్ న్యూస్:: చేగుంట ::**

భారత దేశంలోనే పువ్వులను బతుకమ్మగా పేర్చి, మహిళలు పూజించే సంస్కృతి గల ఏకైక రాష్ట్రం తెలంగాణ అని చేగుంట మండల విద్యాధికారిని నీరజ అన్నారు. శనివారం మండల కేంద్రమైన చేగుంటలోని పి ఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బతుకమ్మ పండుగ ఉత్సవాలను ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి ఘనంగా నిర్వహించారు. విద్యార్థినిలు వివిధ రకాల పూలను తీసుకువచ్చి పాఠశాలలో బతుకమ్మలను పేర్చారు. దసరా సెలవులు మొదలు కావడంతో మండలంలోని పాఠశాలలలో బతుకమ్మ ఉత్సవాలను నిర్వహించడం విశేషం. చేగుంట పాఠశాలలో బతుకమ్మ ఆడిన మండల విద్యాధికారిని నీరజ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల సంస్కృతి సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రత్యేకగా నిలుస్తుందని అన్నారు. తెలంగాణ ప్రజల జీవన విధానంలో భాగంగా నిలిచిపోయిన బతుకమ్మను వచ్చే తరాలకు అందించాల్సిన బాధ్యత పెద్దలకు ఉందన్నారు. పాఠశాలలలో బతుకమ్మ పండుగను నిర్వహించడం వల్ల విద్యార్థులకు మన సంస్కృతి,సంప్రదాయాల విశిష్టత,ప్రాధాన్యత తెలుస్తుందన్నారు. తొమ్మిది రోజులపాటు బాలికలు, మహిళలు అడవి నుండి,పొలాల నుండి సేకరించిన పువ్వులను బతుకమ్మగా పేర్చి, గౌరమ్మ రూపంగా భావించి పాటలు పాడుతూ బతుకమ్మ ఆడి గంగమ్మ ఒడికి చేరుస్తారని తెలిపారు. బాలికలకు మహిళలకు ప్రత్యేకమైన ఈ పండుగను ఎంతో ఆనందంగా జరుపుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేశ్వర్,సుధాకర్ రెడ్డి,రఘుపతి,రాధా, రమా, రమాదేవి, చల్లా లక్ష్మణ్,రావుల వెంకటేష్, సురేందర్, రాధా, సరస్వతి, భవాని, రేఖ, శ్రీ వాణి, ఉమా, ఉమామహేశ్వరి, సత్యనారాయణ, రమాదేవి,హిమవర్ష,సీఆర్పీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## దేశంలోనే మొదటి స్థానంలో నిలిచేలా నర్మెటలో
# ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ

## కేంద్ర ప్రభుత్వం టన్నుకు 25 వేల రూపాయల ధర చెల్లించాలి

## రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు



**మేజర్ న్యూస్, నంగునూరు:-**

ప్రపంచంలోని అత్యాధునికమైన యంత్రాలతో దేశంలోనే మొదటి స్థానంలో నిలిచేలా నర్మెట్ట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ని నిర్మించామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని నర్మెట గ్రామంలో నిర్మించిన .

మిగతా 2 లో..

## నేడు చింతమడక కు
## రానున్న కల్వకుంట్ల కవిత

**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:**

తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నేడు సిద్దిపేట రూరల్ మండలం చింతమడక గ్రామంలో బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొననున్నారు. మధ్యాహ్నం గ్రామానికి చేరుకుని శివాలయం, రామాలయం సందర్శించి దర్శనం చేసుకుని, మాజీ సర్పంచ్ పెద్దెల్లిగారి బిక్షపతి ఇంట్లో ఎంగిలి పూల బతుకమ్మ పెర్చి, శివాలయం వద్ద, రామాలయం వద్ద బతుకమ్మతో దర్శనం చేసుకుని, గుడి ముందు గ్రౌండ్ లో బతుకమ్మ సంబరాలు జరుపుకుంటారు.



## వీర బైరాన్ పల్లి గా మార్చాలని ముఖ్యమంత్రికి ఎంపీ వినతి.....

2 లో..

## మంజీరా బ్యారేజ్ ను పర్యాటక పర్యావరణ, కేంద్రంగా మారుస్తాం

## జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.**

సంగారెడ్డి జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న మంజీరా బ్యారేజ్ ప్రాంతాన్ని



మిగతా 2 లో..

# మాజీ ప్రజాప్రతినిధుల "పదవి భ్రమ".?



మిగతా 2 లో..

అధికారిక కార్యక్రమాల్లో ఆధిపత్యం!"

"ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుండగానే.. మాజీ ప్రజా ప్రతినిధులు ముందంజలో!"

"ప్రోటోకాల్ ఉల్లంఘన..

"దాతల సహాయాన్నీ తమకే క్రెడిట్ చేసుకుంటున్న మాజీ ప్రజాప్రతినిధులు!"

**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండల పరిధిలో తాజా మాజీ ప్రజాప్రతినిధుల ప్రవర్తన ప్రజల్లో

## హాస్టల్, కళాశాల భవనాల నిర్మాణానికి
# ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

## టీజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి



2 లో..

# దేశంలోనే మొదటి స్థానంలో నిలిచేలా నర్మెటలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ



(మొదటి పేజీ తరువాయి..)

ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నీ తెలంగాణ ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి తో కలిసి సందర్శించి డ్రై రన్ ద్వారా జరుగుతున్న ముడి పామాయిల్ ఉత్పత్తిని పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభోత్సవం నిర్వహించి, ఫ్యాక్టరీ వద్ద రాష్ట్రంలోని లక్షమంది ఆయిల్ పామ్ రైతులతో సభ నిర్వహిస్తామన్నారు.జిల్లా అధికార యంత్రాంగం, ఆయిల్ ఫెడ్ అధికారులు ఫ్యాక్టరీ నిర్మాణం వేగంగా జరిగేలా చూశారు. వారికి అభినందనలు తెలిపారు.మన దేశం ప్రతి సంవత్సరం వంట నూనె కోసం లక్ష కోట్ల రూపాయలను ఇతర దేశాలకు చెల్లిస్తుందన్నారు. కేవలం మూడు శాతం నూనె మాత్రమే మన దేశంలో తయారవుతుందని చెప్పారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో ఇక్కడ ఆయిల్ రిఫైనరీ కూడా నిర్మిస్తున్నామని పేర్కొన్నారు.కల్తీ లేని స్వచ్ఛమైన వంట నూనె ఇక్కడ ఉత్పత్తి అవుతుందన్నారు.ఎలాంటి పొల్యూషన్ రాకుండా పామాయిల్ గింజల పిప్పి తో 4 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసేలా ఏర్పాటు అయిందన్నారు.కరెంటు ఇబ్బందికి కూడా ఫ్యాక్టరీ కి ఉందదని,గింజల నుంచి కూడా ఆయిల్ ను ఉత్పత్తి చేస్తున్నామని దాంతో రైతులకు మరింత ఆదాయం సమకూరుతుందన్నారు. ఈ ఫ్యాక్టరీ లో ఓ.ఈ.ఆర్ కూడా అధికంగా ఉండడంతో భవిష్యత్తులో ఇక్కడ నిర్ణయించే ధరను నిర్ణయించి దేశంలోని ఆయిల్ పామ్ రైతులకు చెల్లించడం జరుగుతుందన్నారు.సిద్దిపేట జిల్లా పీఠభూమిలో ఎత్తైన స్థానంలో ఉందని ,రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు కేంద్ర స్థానంలో ఉంది ఎక్కడి నుండైనా సులభంగా ఆయిల్ పామ్ గెలలను రవాణా చేయవచ్చన్నారు.దేశంలో 13 లక్షల ఎకరాలలో ఆయిల్ పామ్ సాగుతుందని,దానిలో సుమారు పది లక్షల ఎకరాలు తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ లోనే ఉందన్నారు.ప్రస్తుతం రాష్ట్రంలో 2 లక్షల 79 వేల ఎకరాలలో ఆయిల్ పామ్ పంట వస్తుందని ,ఈ సంవత్సరంలో మరో లక్ష ఎకరాలు అదనంగా రావాలన్నారు.రాష్ట్రంలో ప్రతి ఉమ్మడి జిల్లాకు ఒక లక్ష ఎకరాల పామాయిల్ సాగు జరగాలని సూచించారు.ఈ రాష్ట్రంలో 20 లక్షల ఎకరాల భూమి ఆయిల్ పామ్ సాగుకు అనుకూలంగా ఉందని ,10 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు జరిగితే మనమే దేశంలో మొదటి స్థానంలో ఉంటామన్నారు.ఆంధ్రాలో 40 సంవత్సరాల క్రితం ఆయిల్ ఫామ్ మొక్కలనను నాటడం ప్రారంభించారు. ఇప్పుడు అక్కడ ఐదు, ఆరు లక్షల ఎకరాల్లో సాగు అవుతుందని చెప్పారు.రాబోయే రెండు, మూడు సంవత్సరాల్లోనే 6 లక్షల ఎకరాల్లో సాగు చేసి దేశంలోనే నెంబర్ వన్ గా తెలంగాణాని నిలపాలని ఆదేశించారు.తెలంగాణ రాష్ట్రంలో సిద్దిపేట జిల్లా మొదటి స్థానంలో నిలవాలనేది మా ఆకాంక్ష అని ధీమా వ్యక్తం చేశారు.ఉద్యానవన శాఖ రాష్ట్ర డైరెక్టర్, జిల్లా కలెక్టర్లు,జిల్లా అధికారులతో సమన్వయం చేస్తూ మండలాల వారీగా ఆయిల్ ఫామ్ తోటల పెంపకం టార్గెట్ పెట్టి దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ స్థానంలో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.అంతర పంటగా కోకో, జాజి లాంటి పంటలు వేసుకోవాలని సూచించారు.పామాయిల్ పంటలలో దిగుబడి తగ్గకుండా వ్యవసాయ శాస్త్రవేత్తలు, ఉద్యానవన అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ దిగుబడి పెంచేలా రైతులకు సూచనలు సలహాలు అందించాలన్నారు.కేంద్ర ప్రభుత్వం టన్నుకు 25 వేల రూపాయల ధర చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూరైతుల కోసం నిరంతరం పరితపించి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని సమయానికి సమకూర్చే లా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారన్నారు.రైతులకు యూరియా అందించేలా కేంద్రంతో ఎప్పుడు మాట్లాడుతూనే ఉన్నారన్నారు.ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నీ పూర్తయి రాష్ట్ర ముఖ్యమంత్రి చే ప్రారంభించేందుకు సిద్ధంగా ఉందన్నారు.జిల్లా కలెక్టర్ కె . హైమావతి మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా రైతుల అదృష్టవంతులన్నారు.ఆయిల్ పామ్ పంటను అమ్ముకానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా స్థానికంగానే ఫ్యాక్టరీ సిద్ధం అయిందన్నారు.ప్రభుత్వ ఆదేశాలతో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తి చేశామని చెప్పారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ రఘునందన్ రావు, ఉద్యానవన శాఖ రాష్ట్ర డైరెక్టర్ షేక్ యాస్మిన్ భాష, జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరీమా అగ్రవాల్, ఆయిల్ ఫెడ్ ఎం.డి. శంకరయ్య, జిల్లా ఉద్యాన వన శాఖ అధికారి సువర్ణ, ఆయిల్ ఫెడ్, ఉద్యానవన వ్యవసాయ తదితర శాఖల అధికారులు,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ,బొమ్మల యాదగిరి,టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తప్పెట శంకర్,అచ్చిన సత్తయ్య, ఎనగందుల నితిన్, చెలికాని యాదగిరి,అనరాజు నాగరాజు, సాధుల పవన్,మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# హాస్టల్, కళాశాల భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

శనివారం ప్రభుత్వ డిగ్రీ ఉమెన్స్ కళాశాల, హాస్టల్ ను సందర్శించిన జగ్గారెడ్డి, నిర్మల ఒక్కో హాస్టల్ గదిలో 12మంది అమ్మాయిలు ఉండేలా విశాలంగా భవనాలు నిర్మించాలని సూచించారు ఒకేసారి 1000 మంది కూర్చొని భోజనం చేసేలా డైనింగ్ హాల్ డిజైన్ ఉండాలి క్లాస్ రూమ్స్, స్టాఫ్ రూమ్స్, లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్, ఆడిటోరియం కోసం ప్రతిపాదనలు రెడీ చేయాలిఅక్టోబరు 10వరకు ఎస్టిమేషన్లు, డిజైన్లు సిద్ధం చేస్తే సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు దామోదర రాజనర్సింహా, శ్రీధర్ బాబు, వివేక్ ల దృష్టికి తీసుకెళ్తానన్న జగ్గారెడ్డినిర్మల ఇక్కడే చదివారు.. నేను కూడా స్టూడెంట్ లీడర్ గా ఆ రోజుల్లో ఈ కాలేజీకి వచ్చేవాడిని అనాడు ర్యాగింగ్ నిర్మూలన కోసం నాగలక్ష్మి అనే అమ్మాయి పోరాటం చేసి ఆత్మహత్య చేసుకోవడం వల్లనే ప్రత్యేకంగా మహిళలకు డిగ్రీ, జూనియర్ కళాశాలలు ఏర్పాటయ్యాయి అని ఆయన అన్నారువెయ్యి మందికి హాస్టల్ విడిది కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయండని అన్నారు.సంగారెడ్డిలోని ప్రభుత్వ డిగ్రీ ఉమెన్స్ కళాశాల, హాస్టల్ ని సందర్శించిన జగ్గారెడ్డి మాకు హాస్టల్ రూమ్స్, సెక్యూరిటీ కావాలని అడిగిన ప్రిన్సిపాల్ 500విద్యార్థులు వున్నారని చెప్పిన ప్రిన్సిపాల్ టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది 31ఉన్నారు హాస్టల్, అన్ని అవసరాలు ఉంటే.. 1300మంది చదువుకోవచ్చునని 25మంది టీసీలు తీసుకున్నారు. ఇంకా 30మంది రెడీ గా ఉన్నారు.ఏడాదికి 420 వస్తారు. ఫస్ట్ ఇయర్ 250జాయిన్ అయ్యారు. ఇంకో 100మంది డిమాండ్ వుంది. 500డిమాండ్ వుంది గ్రామాల నుంచి వచ్చే వారు హాస్టల్ కావాలిహాస్టల్ భవనం 8నెలల క్రితం స్టార్ట్ అయ్యింది. పీఎం ఉషా పథకం కింద అదనపు గదులు 10క్లాస్ రూమ్స్, 100మందికి అదనంగా హాస్టల్ వసతి కావాలి.సమస్యలు తెలుసుకొని, పరిష్కారం చూపేలా పర్యటన కొనసాగింది. డిగ్రీ కాలేజీ హాస్టల్ ఇప్పటి వరకు జరిగిన పని, బాలన్స్ కోసం ఎన్ని నిధులు కావాలి అని జగ్గారెడ్డి అడిగారు.హాస్టల్ లో అదనంగా 300మంది ఉండేలా క్లాస్ రూమ్స్, హాస్టల్, వసతి అందుబాటులోకి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను నిర్మల ఆదేశించారు.రూమ్స్ విశాలంగా ఉండాలి. ఒక్కో రూమ్ లో 12 మంది ఉండేలా హాస్టల్ రూమ్స్ డిజైన్ చేయాలి.ఒక రూంలో 6మంది కెపాసిటీ.. కానీ 12 మంది వుంటున్నారు. (90మంది కెపాసిటీ.. 140మంది హాస్టల్లో ఉన్నారు వెయ్యి మందికి హాస్టల్ accom-dation కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయండి. డైనింగ్ చూడండి. అందరూ (1000) ఒకేసారి భోజనం చేసేలా ఉండాలి. కిచెన్ కూడా అలాగే ఉండాలి.(furniture తో సహా)అక్టోబర్ 10వరకు ప్రతిపాదనలు చేసి.. Meeting పెట్టండి. ఎడ్యుకేషన్ కోసం.. క్లాస్ రూమ్స్, స్టాఫ్, లైబ్రరీ, ల్యాబ్, ఆడిటోరియం అన్ని ఉండేలా 1000మందితో ఉండేలా ప్రతిపాదనలు ఖేడ్, వికారాబాద్, జహీరాబాద్, కల్హేర్ సదశివపేట్, జోగిపేట, తండూరు. జిన్నారం. అందోల్, బెజ్జికి, సిద్దిపేట, హుస్నాబాద్ నుంచి వస్తున్నారు.ఉర్దూ చదివే బీఏ విద్యార్థులు 180మంది. బీకామ్ కోసం ప్రపోజల్ సీఎం రేవంత్ రెడ్డి, మినిస్టర్ దామోదర దృష్టికి తీసుకెళతా అక్టోబర్ 10వరకు ఎస్టిమేషన్స్, డిజైన్స్ సిద్ధం చేయాలి. నిర్మల ఇక్కడే చదివారు. నేను కూడా స్టూడెంట్ ఆర్గనైజేషన్ లో వచ్చేవాడిని నిర్మల అంతా ఇక్కడే చదువుకున్నారు. సమాజంలో ఏం జరుగుతుందో.. తెలుసుకోవాలో ప్రెస్ పని సమస్య ను గుర్తించి.. మీరే జనాల దగ్గరకు పోయి సమస్యను ప్రచురించాలని పోయిన పదేళ్లు నేను అధికారంలో లేను. ఉమ్మడి రాష్ట్రం లో ఎంత కావాలో అంత చేశాను. పదేళ్లు ప్రజలకు నష్టం జరిగింది.

రాజకీయాల మీద నాకు పెద్దగా లేదు. మా పార్టీ అధికారంలో వుంది. నేను చెప్పే సీఎం, మినిస్టర్ వింటారు. ఒక వ్యక్తిగా వచ్చా.. ఒక సంస్థను కాపాడే పని కోసం వచ్చా ఈ ఊరి వ్యక్తిగా వచ్చా. ఛాలెంజ్ గా తీసుకుంటా. ఈ కాలేజీని సక్సెస్ చేస్తా. ఈ కాలేజీ అభివృద్ధి అయితే.. 1000మంది చదవ గలిగితే.. చాలా మేలు జరుగుతుందిప్యూచర్ దృష్టిలో పెట్టుకొని.. డిజైన్ చేద్దాం.హాస్టల్ ఇంకో అదనపు బిల్డింగ్, కాలేజీ కొత్త భవనం మంజూరు చేయాలని టిజిఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డిని జగ్గారెడ్డి కోరారు.

# మంజీరా బ్యారేజ్ ను పర్యాటక పర్యావరణ, కేంద్రంగా మారుస్తాం



(మొదటి పేజీ తరువాయి..)

పర్యాటక కేంద్రంగా పర్యావరణ పరిరక్షణ విద్య కేంద్రంగా తీర్చిదిద్దడానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. శనివారం సంగారెడ్డి కులబ్ గూర్ సమీపంలో ఉన్న మంజీరా బ్యారేజ్ ను, మంజీరా డ్యాం వైల్డ్ లైఫ్ శాంక్చురీ ని జిల్లా కలెక్టర్ సదర్శించారు. ఈ వైల్డ్ లైఫ్ శాంక్చురీ ని హెచ్ఎం డబ్ల్యు ఎస్ %డ% ఎస్ ఎస్ బి నియంత్రణలో ఉన్నట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా వైల్డ్ లైఫ్ శాంక్చురీ ప్రాంతాన్ని కలెక్టర్ పూర్తిగా తిరిగి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అటవీ అధికారి సి . శ్రీధర్ రావు, నీటిపారుదల శాఖ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జై భీమ్, హెచ్ఎం డబ్ల్యుఎస్ %డ% ఎస్ బి డిప్యూటీ జనరల్ మేనేజర్ అజీజుద్దీన్, ఫారెస్ట్ రేంజ్ అధికారి దేవుళ్ళ సంగారెడ్డి మున్సిపల్ కమిషనర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మంజీరా బ్యారేజ్ నీటిమట్టం పూర్తి స్థాయికి చేరుకున్నదని నాలుగు క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని కిందల కిందికి విడుదలవుతున్న విషయాన్ని కలెక్టర్ గమనించారు అనంతరం కలెక్టర్ హెచ్ ఎం డబ్ల్యు ఎస్ %డ% ఎస్ బి పరిధి లోని ప్రాంతాలను పరిశీలించి వృర్థం జలాలను నిలువచేసి శుద్ధి చేయడానికి ఏర్పాటు చేసిన చిన్న చెరువును పరిశీలించారు. మంజీరా బ్యారేజ్ ప్రాంతాన్ని భవిష్యత్తులో పర్యాటక పర్యావరణ విద్యార్థులు సంబంధ విషయ కార్యక్రమాలు నిర్వహించడానికి అనువుగా మార్చేందుకు అవసరమైన ప్రతిపాసుల సిద్ధం చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# వీర బైరాన్ పల్లి గా మార్చాలని ముఖ్యమంత్రికి ఎంపీ వినతి.....

**మద్దూరు/మేజర్ న్యూస్....**

దూళ్మిట్ట మండలంలోని బైరాన్ పల్లి గ్రామాన్ని వీర బైరాన్ పల్లి గా పేరు మార్చాలని కోరుతూ భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా బైరాన్ పల్లి లో జరిగిన పోరాటం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. రజాకార్ల దాడిలో 119 మంది గ్రామస్తులు అమరులైనట్లు గుర్తు చేశారు. నాటి అమరవీరుల త్యాగాలకు గుర్తుగా గ్రామాన్ని వీర బైరాన్ పల్లి గా పేరు మార్చుతూ గెజిట్ విడుదల చేయాలన్నారు. దీనిపై సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. దీంతోపాటు గ్రామంలోని బురుజు అమరవీరుల స్థూపం ల వద్ద మరమ్మత్తుల కోసం తన నిధులనుండి 10 లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.

# మాజీ ప్రజాప్రతినిధుల 'పదవి భ్రమ'. ?

(మొదటి పేజీ తరువాయి..)

చర్చనీయాంశమైంది. పదవీకాలం ముగిసినా ఇప్పటికీ తామే పదవిలో ఉన్నట్టుగా వ్యవహరిస్తున్న మాజీ ప్రజా ప్రతినిధులు, పంచాయతీ కార్యక్రమాల్లో ప్రత్యక్షంగా జోక్యం చేసుకుంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతున్నా కూడా, గ్రామ పంచాయతీ అధికారిక సమావేశాల్లో, అభివృద్ధి కార్యక్రమాల్లో మాజీ నేతలు ముందుండి హాజరై ప్రోటోకాల్‌ను ఉల్లంఘిస్తూ రాజకీయ ప్రాధాన్యం సాధించాలనే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి త ము పదవిలో ఉండగా చేసిన అభివృద్ధి పనుల బిల్లులు ఇప్పటికీ చెల్లించకపోవడంతో కొనసాగుతున్నట్టుగా తెలుస్తోంది. అంతేకాదు, ప్రభుత్వం నుండి వస్తున్న నిధులు, అభివృద్ధి పనులు, లేదా గ్రామాభివృద్ధి కోసం దాతలు ఇచ్చే సహాయాన్ని కూడా "మేమే చేయిస్తున్నాం" అంటూ ప్రచారం చేసుకోవడం స్థానికులలో తీవ్ర అసంతృప్తి కలిగిస్తోంది.

అధికారులు ఇప్పటికైనా అధికారిక కార్యక్రమాల్లో ప్రోటోకాల్ నిబంధనలను కచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యేలు




నిజాంపేట మండల పరిధిలోని నందిగామ గ్రామానికి చెందిన విలేకరి కట్టప్రభాకర్ తమ్ముడు కట్ట శ్రీనివాస్(55) గుండెపోటుతో మరణించడం జరిగింది. అలాగే నిజాంపేటకు చెందిన బిఆర్ఎస్ మాజీ కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ అజీజ్ అజీజ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నసీరుద్దీన్,ల తండ్రి మహమ్మద్ షాబుద్దీన్ (90) గుండెపోటుతో మరణించగా ఇరువురి కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి, హాజరై పార్థివ దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఇరువురి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే లీలా గ్రూప్ చైర్మన్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మోహన్ నాయక్, మాజీ జెడ్పిటిసి పంజా విజయ్ కుమార్, హాజరై వారి కుటుంబ సభ్యులను పరమర్శించి మనో ధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో టీపీపీసీ కార్యదర్శ్ చౌదరి సుప్రభాత్ రావు రమేశ్ రెడ్డి రామాయంపేట మాజీ మునిసిపల్ వైసు చైర్మన్ పుట్టి యాదగిరి తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

## ఘనంగా బతుకమ్మ సంబరాలు




**రామాయంపేట మేజర్ న్యూస్**

రామాయంపేట మున్సిపాలిటీలోని మంజీరా విద్యాలయంలో శనివారం నాడు ఘనంగా బతుకమ్మ ఉత్సవాలను నిర్వహించారు. ప్రకృతిని ఆరాధించే పండగ బతుకమ్మ పండగ .పూలు బాగా వికసించే కాలంలో జలవనరులు, సమృద్ధిగా పొంగి పొరలే సమయంలో బతుకమ్మ పండుగ జరుపుకోవడం ఆనవాయితీ. స్త్రీలు బొడ్డెమ్మను దశమి రోజు నుంచి ఆరంభిస్తారు. మట్టితో చేసే దుర్గాదేవి బొమ్మలను బతుకమ్మతోపాటు నిమజ్జనం చేస్తారు. బృహతమ్మ నుంచి శివలింగాన్ని వేరు చేసినందుకుగాను తమ దుఃఖాన్ని చోళులకు తెలియజేస్తూ మేరు పర్వతంలో పూలను పేర్చి బతుకమ్మను నిర్వహించడం మొదలుపెట్టారు. తెలంగాణ వాసులు అలా ప్రతి ఏడాది బతుకమ్మను జరపడం ఆనవాయితీగా దాదాపు వేయి సంవత్సరాల నుంచి బతుకమ్మను తెలంగాణవాసులు జరుపుకుంటున్నారు. ఆడపిల్లలు అందరూ ఒకచోట చేరి తీరొక పూలతో అందంగా పేర్చేది బతుకమ్మ. మొదటి రోజు అమావాస్య రోజు జరుపుకునే బతుకమ్మను ఎంగిలిపూల బతుకమ్మని, రెండవ రోజు అటుకుల బతుకమ్మని, మూడవరోజు ముద్దపప్పు బతుకమ్మని, నాలుగవ రోజు నాన్న బియ్యం బతుకమ్మని, ఐదవరోజు అట్ల బతుకమ్మ అని ,ఆరవ రోజు అలిగిన బతుకమ్మ అని ,ఏడవ రోజు వేపకాయల బతుకమ్మ అని ,ఎనిమిదవ రోజు వెన్న ముద్దల బతుకమ్మ అని ,చివరి తొమ్మిదవ రోజున సద్దుల బతుకమ్మ అని సద్దులు కలిపి నైవేద్యంగా పెట్టడం జరుగుతుంది. ఊరువాడ అంతా కలిసి ఉత్సాహంగా జరుపుకునే పండుగ . ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు సంప్రదాయ దుస్తులలో వచ్చి బతుకమ్మలను తీరొక ఆకృతిలో పేర్చడం జరిగింది . తులసి కోట ఆకారంలో, శివలింగం, ఆకారంలో, దుర్గా స్వరూపిణి ,నవ అలంకారాలలో విద్యార్థులందరూ బతుకమ్మలను భక్తిశ్రద్ధలతో పేర్చడం జరిగింది. పిల్లలందరూ బతుకమ్మలు ,కోలాటాలు ఆడి చివరికి బతుకమ్మలను చెరువులో నిమజ్జనం చేశారు. విద్యార్థినీ విద్యార్థులు దుర్గామాత ఆకృతిని చక్కగా గీయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సురేష్, కరస్పాండెంట్ జితేందర్ రెడ్డి వాసవి, మౌనిక , సౌమ్య సుస్మిత అనిల్ శ్రీశైలం శ్రీనిత పాల్గొన్నారు. ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం వలన భావితరాలకు మన సంస్కృతి సంప్రదాయాలను పండుగల యొక్క గొప్పతనాలను వాటి విశిష్టతను తెలియజేయడమే లక్ష్యంగా ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు

## అంబులెన్స్ లో తనిఖీ చేసిన జిల్లా అధికారి రవికుమార్..

**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండలానికి సంబంధించిన అంబులెన్స్ ను శనివారం జిల్లా అధికారి రవికుమార్,ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. అంబులెన్స్ కు సంబంధించి రికార్డుల ను మందులను పరిశీలించారు. జిల్లాలో వైరల్ ఫీవర్ కేసులు ఎక్కువ అవుతున్నాయని అంబులెన్స్ నిర్వాహకులు అప్రమత్తం గా వుండాలని ప్రమాదంలో యాక్సిడెంట్ కేసులు పట్ల అంబులెన్స్ సిబ్బంధి పనితీరును అభినందించారు. ఈ కార్యక్రమంలో స్వామి,సురేష్, ఉన్నారు.

## ఆర్టీజన్ల ముందస్తు అరెస్టులు



**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల కేంద్రంలో శనివారం విద్యుత్ ఆర్టీజనులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాదులో ఆర్టిజన్ల జేఏసీ ఏర్పాటు కు బయలుదేరుతున్న తరుణంలో పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగిందన్నారు. ఈ అక్రమ అరెస్టులకు భయపడేది లేదని ఆర్టిజన్ల సమిష్టి కృషితో జేఏసీ ఏర్పాటు చేసుకుంటామని వారి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టిజన్లు తిరుపతి,దేవరాజ్,బాలయ్య, ఉన్నారు.

## పేకాట రాయుళ్ల అరెస్ట్

**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల పరిధిలోని వెంకటాపూర్ (కె) గ్రామ శివారులో గల గోపరి రమేష్ కు చెందిన పౌల్ట్రీ ఫామ్ లో విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్సై రాజేష్ ఆయన సిబ్బంది తో కలిసి దాడులు నిర్వహించగా పేకాట ఆడుతున్న ఆరుగురిని పట్టుకొని వారి వద్ద 6 సెల్ ఫోన్లు, 2 బైకులు, రూ.50,960 నగదును స్వాధీనం చేసుకొని అట్టివారిపై కేసు నమోదు చేశారు. శనివారం సత్ప్రవర్తన కింద ఆరుగురుని తాహసిల్దార్ ముందు బైండ్ ఓవర్ చేయడం జరిగిందన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినట్లయితే అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు..



**రామాయంపేట మేజర్ న్యూస్**

తెలంగాణ ఆడపడుచుల ఆరాధ్య దైవమైనటువంటి బతుకమ్మ పండుగ సంబరాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా నిజాంపేట మండల కేంద్రంలో శనివారం ఎంగిలిపూల బతుకమ్మ సందర్భంగా మహిళలు గాంధీ కచేరి వద్దకు చేరుకొని బతుకమ్మ ఆటపాటలతో బతుకమ్మ పండుగ సంబరాలను జరుపుకున్నారు. మహిళలు సాంప్రదాయ పద్ధతులతో బతుకమ్మ పండుగ వేడుకలను జరుపుకుంటామని మహిళా సోదరీమణులందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలుతాజా మాజీ ఎంపిటిసి లహరి, వినోద, జ్యోతి, వర్ష, ప్రియాంక, సుజాత, స్వప్న, లావణ్య కవిత,లక్ష్మి,శోభ, తదితరులు ఉన్నారు.

## మీటర్ రీడర్ల ముందస్తు అరెస్ట్.....

**మద్దూర్/మేజర్ న్యూస్....**

మద్దూరు మండలంలో పనిచేస్తున్న మీటర్ రీడర్లను శనివారం మద్దూర్ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా మీటర్ రీడర్లు మాట్లాడుతూ 30 రోజుల పని దినం కల్పించాలని కోరుతూ ఎస్పీడీసీఎల్ ఆఫీస్ ముందు చేపట్టిన ధర్నాకు వెళ్లకుండా మద్దూరు పోలీసులు ముందస్తుగా అరెస్టులు చేయడం అప్రజాస్వామికమని అన్నారు. మీటర్ రీడర్స్ కి ఎన్పి,డి,సి,ఎల్ లో 30 రోజుల పని దినాన్ని కల్పిస్తున్నారని అదేవిధంగా ఎస్పి,డీ,సీ,ఎల్ లో కూడా అదే పద్ధతి అమలు చేయాలని డిమాండ్ చేశారు. పీస్ రేట్ పద్ధతిలో కార్మికుల పని చేయడం వల్ల కుటుంబాలు గడవలేని పరిస్థితిలో ఉన్నాయన్నారు. ఎస్పీడీసీఎల్ మేనేజ్మెంట్ వెంటనే 30 రోజుల పని దినాన్ని కనిపించాలని వారు డిమాండ్ చేశారు.



## మండల ఎస్టీయు నూతన కార్యవర్గం



**పెద్దశంకరంపేట మేజర్ న్యూస్**

మండల ఎస్టీయు నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎస్టీయు మండల అధ్యక్షుడిగా ఎం.రాధాక్రిష్ణ, ప్రధాన కార్యదర్శిగా వెంకటేశం,కోశాధికారిగా ఎన్.ఆనంద్, అసోసియేట్ అధ్యక్షుడిగా సిద్ధిరాములు, ఉపాధ్యక్షులుగా సుధీర్, స్వప్న, సాయిలు, సందీప్, సెక్రటరీగా శేఖర్ గౌడ్, నవకాంత్, మాధవీలత, శైలజ, శేఖర్, శివప్రసాద్, ఫైనాన్స్ కమిటీ మెంబర్స్ సాయాగౌడ్, ప్రవీణ్, సత్యనారాయణ, సందీప్రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా ఎన్.శ్రీనివాస్, అజయ్. నరేష్, వెంకేటశం, జిల్లా కౌన్సిలర్లలుగా శ్రీనివాస్, మామిడి కుమార్, అశోక్డి, బొడ్ల శ్రీనివాస్లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఎన్నికల పరిశీలకులు బి.శ్రీనివాస్ పర్యవేక్షించారు.



# వ్యాపారస్తులు తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలి

## అమీన్ పూర్ ఆర్వో మనోహర్



**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని సుల్తాన్ పూర్, దయార గండిగూడ ప్రాంతాల్లో భారీ ఎత్తున స్క్రాప్ గోదాములు నిర్మించి వ్యాపారాలు నిర్వహిస్తున్నారని ఆ యొక్క వ్యాపారస్తులు తప్పనిసరిగా అమీన్ పూర్ మున్సిపల్ కార్యాలయం నుండి ట్రేడ్ లైసెన్సులు పొందాలని అమీన్ పూర్ ఆర్వో జి.మనోహర్ కోరారు. శనివారం నాడు అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని గండిగూడెంలో నిర్మించిన పలు వ్యాపార సంస్థలకు మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి ఆదేశాల మేరకు నోటీసులు జారీ చేశారు. అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలో వ్యాపారం నిర్వహించుకునే వ్యాపారస్తులు ప్రతి ఒక్కరూ ట్రేడ్ లైసెన్సులు పొందాలని ఆర్వో మనోహర్ కోరారు. వ్యాపారస్తులు నిర్లక్ష్యంగా ట్రేడ్ లైసెన్సులు పొందకుండా వ్యాపారాలు కొనసాగిస్తే వారి యొక్క ఆస్తులను సీజ్ చేయడం జరుగుతుందని కావున మున్సిపాలిటీ అభివృద్ధికి వ్యాపారస్తులందరు సహకరించాలని మనోహర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ కాంత్ రెడ్డి పలువురు బిల్ కలెక్టర్లు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అడిషనల్ కలెక్టర్ ప్రత్యేక పూజలు

**జిన్నారం మేజర్ న్యూస్:**



జిన్నారం మున్సిపల్ పరిధిలోని కొడకంచి గ్రామంలోని సుప్రసిద్ధ శ్రీ ఆదినారాయణ స్వామి ఆలయాన్ని సంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ మాధురి శనివారం దర్శించుకున్నారు. ఆలయ ఫౌండర్ అల్లాని రామోజీరావు ఆమెకు ఘన స్వాగతం పలికారు. వెండి బంగారు బల్లులను దర్శించుకొని ఆదినారాయణ స్వామికి అడిషనల్ కలెక్టర్ అర్చకుల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాన్ని సందర్శించడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అల్లాని రామోజీరావు అడిషనల్ కలెక్టర్ ను ఘనంగా సన్మానించగా అర్చకులు ఆశీర్వచనాలతో పాటు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో తాసిల్దార్ దేవదాస్ ,ఆర్ఐ జయప్రకాష్ నారాయణ ,కార్యదర్శి ఉమామహేశ్వర్ , స్థానిక నాయకులు , గ్రామస్తులు , తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాగత కార్యక్రమం




**పాపన్నపేట మేజర్ న్యూస్:**

మండల కేంద్రము లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ప్రథమ సంవత్సర విద్యార్థులకు స్వాగత కార్యక్రమం ఏర్పాటు చేసారు. కళాశాల ప్రిన్సిపాల్ నర్సింలు మరియు అధ్యాపకులు జ్యోతి ప్రజ్వలన తో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రిన్సిపాల్ నర్సింలు గారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత పాఠ్యపుస్తకాలు, నిష్ణాతులైన అధ్యాపకులు, డిజిటల్ తరగతి గదులతో పాటు అన్ని రకాలైన వనరులు అందుబాటులో ఉన్నాయని కావున మండల పరిధిలోని విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని అన్నారు. అంతే కాకుండా విద్యార్థుల జీవితంలో ఇంటర్మీడియట్ అనేది కీలకమైన స్థాయి అని ఈ దశలో మనం చేసే కృషి ద్వారానే మన భవిష్యత్తు నిర్ణయించబడుతుంది అని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులు సైతం కళాశాల పట్ల తమకు గల అనుభవాలు, అనుభూతులు పంచుకున్నారు. తర్వాత విద్యార్థులు వివిధ సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా కార్యక్రమాన్ని ఉత్తేజ పరిచారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నర్సింలు, అధ్యాపకులు సతీష్, శ్రీనివాస్, సంతోష్, శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్, రమేష్, సంధ్యారాణి, దేవదాసు, నవీన్ కుమార్, ప్రణీత్ రెడ్డి, మధుసూదన్ కళాశాల సిబ్బంది రాజు, జగదీశ్, నారాయణ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## దేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు కలెక్టర్ కు ఆహ్వానం



**పాపన్నపేట మేజర్ న్యూస్:**

మెదక్ జిల్లా పాపన్నపేట మండలం ఏడుపాయలలో కొలువై ఉన్న శ్రీ వనదుర్గ భవాని అమ్మవారి దేవస్థానంలో ఈనెల సెప్టెంబర్ 22 వ తేదీ నుండి 02.10.2025 వరకు వన దుర్గ భవాని అమ్మవారి కి శరన్నవరాత్రి ఉత్సవాలు జరగనున్నాయి. ఈ ఉత్సవాలకు రావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ను ఏడుపాయల దుర్గామాత ఆలయ కార్యనిర్వహణ అధికారి చంద్రశేఖర్ ఆహ్వానించారు. ఆయన వెంట ఆలయ సిబ్బంది శ్రీనివాస్, ప్రధాన పూజారి శంకర్ పంతులు ఉన్నారు. కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ ను ఆలయ అధికారులు పండితులు ఆశీర్వదించి ఆహ్వాన పత్రికను అమ్మవారి ప్రసాదాన్ని అందించారు.

## రేషన్ బియ్యం పట్టివేత

**రేగోడు మేజర్ న్యూస్:**

అక్రమంగా బొలెరో వాహనంలో తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని శుక్రవారం రేగోడు మండలం లోని పోచారం చౌరస్తా వద్ద రాత్రి పట్టినట్లు ఏఎస్ఐ శంకర్ తెలిపారు. ఏఎస్సై వెల్లడించిన వివరాలు.. టీఎస్12 యుడి5726 బొలెరో వాహనంలో పెద్ద తండా నుండి నారాయణఖేడ్ వైపు సుమారు 25 నుండి 30 క్వింటాళ్లు రేషన్ పట్టుకొని రెవెన్యూ అధికారుల గిరిధవార్ విజయలక్ష్మి, జిపిఓ లు రమేష్, డీటీవోలు నర్సింలు, జూనియర్ అసిస్టెంట్ సాయిలు పంచ నామాలు చేసి డ్రైవర్ రాజు పై కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై పేర్కొన్నారు.



## బతుకమ్మ దసరా సెలవుల్లో పిల్లలు జాగ్రత్తలు పాటించాలి:

**కొల్చారం మేజర్ న్యూస్ ..**



కొల్చారం మండల విద్యార్థులు బతుకమ్మ దసరా సెలవుల్లో పిల్లలు చెరువుల వద్దకు వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి ఎంఈఓ సత్యనారాయణ రావు విద్యార్థులకు తెలిపారు ప్రాథమిక పాఠశాల చిన్న ఘనపూర్ నందు శనివారం పిటిఎం సమావేశానికి హాజరైన మండల విద్యాధికారి సత్యనారాయణ రావు పి టీ ఎం సమావేశంలో ఉపాధ్యాయులు తల్లిదండ్రులతో మాట్లాడుతూ విద్యార్థులని ప్రతిరోజు బడికి ఖచ్చితంగా హాజరయ్యే విధంగా చూడాలని తెలియజేయడం జరిగింది దసరా సెలవులలో విద్యార్థులు చెరువు దగ్గరికి వెళ్లేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని సెలవులలో ఇంటి వద్ద పిల్లలని కచ్చితంగా రోజు ఒక గంట చదివించాలని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా పాఠశాలల్లోని విద్యార్థుల యొక్క ప్రతిభా ప్రదర్శన తల్లిదండ్రుల ముందు ప్రదర్శించడం జరిగింది ఈ సమావేశంలో ప్రధాన ఉపాధ్యాయులు సత్యనారాయణ సరిత ప్రియాంక జ్యోతి వీరేశం బ్రహ్మచారి రమేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# దసరా బతుకమ్మ ఉత్సాహం... విద్యార్థుల సంబరాలు కేరింతలు...

## పూలతో పండగ స్కూల్ విద్యార్థుల బతుకమ్మ ఆనందం... సాంప్రదాయ వేషాధారణలో విద్యార్థుల సందడి..





**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని సాయి హై స్కూల్ ప్రాంగణంలో కరస్పాండెంట్ రమేష్ బాబు ఆధ్వర్యంలో శనివారం దసరా బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి, విద్యార్థులు ఆటపాటలతో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు.రంగురంగుల పూలతో విద్యార్థులు బతుకమ్మ పేర్చి చక్కని ఆటపాటలతో బతుకమ్మ గీతాన్ని ఆలపించి బతుకమ్మ పండుగ ఫెస్టివల్ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ... సాయి హై స్కూల్లో ప్రతి ఏటా దసరా బతుకమ్మ సంబరాలు అంగ రంగ వైభవంగా నిర్వహిస్తాం, తిరొక పువ్వులతో విద్యార్థులు బతుకమ్మలు పేర్చి ఆటపాటలతో కోలాటంతో బతుకమ్మ సంబరాలు నిర్వహిస్తాం. సాంప్రదాయ వేషధారణలో విద్యార్థులు చాలా సందడి చేయడం జరిగింది సాంప్రదాయ రంగులు పూల బతుకమ్మలతో పాఠశాల ఆవరణ మొత్తం పండుగ వాతావరణంగా మారింది. సాంస్కృతిక కార్యక్రమాలు చిన్నారుల ప్రత్యేక నృత్యాలు పాటలు ప్రేక్షకులను మెప్పించాయి, అందరూ కలిసికట్టుగా బతుకమ్మను ఎత్తిపాడుతూ ఐక్యతను చాటుకున్నారు. సంతోష కేరింతలు విద్యార్థుల అర్షద్వానాలతో పాఠశాల సందడి చేసింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ,ఉపాధ్యాయురాలు , విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం

## ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి

**తూప్రాన్ : మేజర్ న్యూస్**

తూప్రాన్ పట్టణంలోని మహంకాళి దేవాలయం ప్రాంగణంలో సిఎంఅర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం శ్రీ సరస్వతీ సేవా సమితి ట్రస్ట్, ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందన లభించింది. సూర్య మెడికల్ యాజమాని బొడ్డు శ్రీహరి రమ్య సౌజన్యంతో శనివారం ఘనంగా ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు. బొడ్డు శ్రీహరి 54వ జన్మదినం సందర్భంగా లయన్ డాక్టర్ జానకిరామ్ సిఆర్ ఆధ్వర్యంలో వేణు తో కలిసి ఆయనను గజమాల, పగిడి టోపీ, శాలువా కప్పి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. వైద్య శిబిరాన్ని మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం వైద్యులు రోగులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి వైద్య శిబిరాలు చాలా అవసరమని, సమాజ సేవలో ముందుండే సంస్థలు, ఆస్పత్రులు మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. శ్రీ సరస్వతీ సేవా సమితి ట్రస్ట్ వైస్ చైర్మన్, సీనియర్ జర్నలిస్ట్ లయన్ డాక్టర్ జానకిరామ్ సిఆర్ మాట్లాడుతూ, ఆరోగ్య సేవలో సామాజిక బాధ్యతతో ముందుకొస్తున్న సిఎంఅర్ హాస్పిటల్ వైద్యులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. సూర్య మెడికల్ యాజమాని బొడ్డు శ్రీహరి రమ్య మాట్లాడుతూ, సమాజానికి ఉపయోగపడే ఇలాంటి ఆరోగ్య శిబిరాలకు ఎల్లప్పుడూ తమ సాయాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. సిఎంఅర్ హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ దుర్గ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, కంటి రోగుల కోసం ప్రత్యేకంగా కాంట్రాస్ట్ లెన్స్ ఆపరేషన్ మంగళవారం రోజున హాస్పిటల్ లో నిర్వహించ నున్నట్లు, శిబిరం నుండి రోగుల రవాణా కోసం ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పించనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ జానకిరామ్ సిఆర్, ఏపూరి రాజు బయ్యా, మున్సిపల్ కౌన్సిలర్ మాజీ రామునిగారి శ్రీశైలం గౌడ్, దుర్గమాత మాల స్వాములు శంకరంపేట నాగరాజు గౌడ్, ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ కంఠాయపాలెం వేణుగోపాల్ స్వామి, షాడ కోటేశ్వర రావు, నాయకులు రాజమొల్ల బిక్షపతి గౌడ్, రామునిగారి మహేష్ గౌడ్, తాటి విఠల్, రామునిగారి చిన్న నాగరాజు గౌడ్, తాటి వెంకటేష్, రామునిగారి అశోక్ కుమార్ గౌడ్, సామల అశోక్ కుమార్, అర్.అంజా గౌడ్, బిజెపి మున్సిపల్ అధ్యక్షులు భూమన్నగారి జానకిరామ్ గౌడ్ మధు, ఇతరులు పాల్గొన్నారు. సిఎంఅర్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ సాయిశ్రీ, డాక్టర్ శివ, మార్కెటింగ్ మేనేజర్ దుర్గ ప్రసాద్ రెడ్డి, మార్కెటింగ్ కోఆర్డినేటర్ రాజ్ నారాయణ, అసిస్టెంట్ అప్తమాలజిస్ట్ అనూష తోపాటు హాస్పిటల్ ట్రైనీ డాక్టర్లు, విద్యార్థులు, సిబ్బంది,మధు, నాగరాజు, వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు,



# బిజెపి నేతృత్వంలో సాంప్రదాయ బద్ధంగా ఆయుధ పూజ

**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

## విజయదశమి సందర్భంగా ఆర్ఎస్ఎస్ ప్రత్యేక కార్యక్రమం... రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలు...



అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని పటేల్ కూడా బీహెచ్ఈఎల్ మెట్రో కాలనీలలో పంచముఖి హనుమాన్ దేవాలయం ఆవరణంలో మరియు కిష్టారెడ్డిపేట్ దుర్గానగర్ కాలనీ ఎలైట్ అపార్ట్మెంట్లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విజయదశమి ఉత్సవం ఆయుధ పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ మాట్లాడుతూ... రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం విజయోత్సవం వైభవంగా నిర్వహించాము, బిజెపి పార్టీ ఆధ్వర్యంలో సాంప్రదాయ ఆయుధ పూజ కార్యక్రమం కన్నుల పండుగ నిర్వహించాము, సాంప్రదాయ భక్తి పూజలు విజయదశమి సందర్భంగా ఆయుధాల పూజ నిర్వహణ. ఆయుధాల ఆరాధన కత్తులు కవచాలు, కర్రలు ఇతర సాంప్రదాయ ఆయుధాల పూజ ఘనంగా నిర్వహించారు, వేద మంత్రోచ్చరణ పండితుల వేద వేషాల నడుమ పూజ నిర్వహణ, జాతీయ స్ఫూర్తి స్వదేశీ సంస్కృతి పరాక్రమానికి చిన్నంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేశాం, ఆనందోత్సవ వాతావరణం కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో హిందూ బంధువులు ,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బతుకమ్మ సంబరాలు

**తూప్రాన్ : మేజర్ న్యూస్**



తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని రావెల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఉపాధ్యాయినిలు అమరవాణి, రూప, సంధ్యారాణి లు సంప్రదాయబద్దంగా గునుగు, తంగేడు, రకరకాల పూలతో బతుకమ్మను పేర్చి విద్యార్థినులతో కలిసి పాటలు పాడుతూ బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శైలేంద్ర, కృష్ణారెడ్డి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# పోషణ పక్వాడ వారోత్సవాలు...

**కుకునూరుపల్లి,మేజర్ న్యూస్...**

మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ వారోత్సవాల ప్రతిజ్ఞ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగ్వాడ్ టీచర్ శివలింగు భాగ్య మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చిరుధాన్యాలను తీసుకోవాలని పిల్లలకు కూడా చిరుధాన్యాలు అలవాటు చేసి వారానికి రెండు సార్లు ఇవ్వడం వలన అనేక పోషకాలు లభిస్తాయి అని అన్నారు. నేటి కాలంలో రసాయనాలతో కూడిన ఆహార పదార్థాలు తీసుకోవడం వలన అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని అన్నారు. ప్రకృతి సిద్ధంగా లభించే పండ్లు ఆకుకూరలు తీసుకోవాలని సూచించారు.

# విద్యార్థులు విద్యలో రాణించాలి






**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ప్రెషర్స్ డే కార్యక్రమంలో శనివారం పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డిఅనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ నారాయణఖేడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల యొక్క పేరు తెలంగాణ రాష్ట్ర మొత్తం ఈ కళాశాల యొక్క గొప్పతనం మరియు విద్యార్థుల యొక్క గొప్పతనం గురించి రాష్ట్రంలో ప్రతి ఒక్కరు గుర్తుచేసుకునే విధంగా మన కళాశాల ఉందని ఎమ్మెల్యే అన్నారు ప్రభుత్వ జూనియర్ కళాశాల రాష్ట్రంలోనే ఇంటర్ ఫలితాలలో మొదటి మరియు రెండవ స్థానాలు పొందడం ఎంతో గొప్ప విశేషమని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు అదేవిధంగా ఈ కళాశాలకు కావలసిన అన్ని సదుపాయోగాలు నేను తప్పకుండా నా తరపున మా ప్రభుత్వం తరపున ఏ లోటు లేకుండా చూసుకుంటానని ఎమ్మెల్యే సంజీవరెడ్డి హామీ ఇచ్చారుకావున ప్రతి ఒక్క విద్యార్థి మంచి విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని చెడు వ్యసనాలకు గాని డ్రగ్స్ లాంటివి జోలికి వెళ్లకుండా మంచి చదువుని చదివి వారి తల్లిదండ్రులకు మరియు చదువు నేర్పిన గురువులకు మంచి పేరు తెచ్చి నారాయణఖేడ్ నియోజకవర్గం పేరును మరిఒక్కసారి నిలబెట్టవలసిందిగా విద్యార్థులకు ఎమ్మెల్యే సంజీవరెడ్డి సూచించారు ఈ కార్యక్రమంలో వారి వెంట కళాశాల ప్రిన్సిపాల్, కళాశాల యొక్క ఉపాధ్యాయులు, మున్సిపల్ మాజీ చైర్మెన్ ఆనంద్ స్వరూప్ శేట్కర్, మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, న్యాయవాది సంగన్న మాజీ ఎంపిటిసి పండరి రెడ్డి శ్రీకాంత్ రెడ్డీ తదితర ముఖ్య నాయకులు విద్యార్దిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు




## స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాలు

**జిన్నారం మేజర్ న్యూస్:**



బొల్లారం మున్సిపల్ పరిధిలోని 12, 13, 19 వార్డులలో కమిషనర్ బి.కిషన్ ఆదేశాల మేరకు శానిటేషన్ సిబ్బంది స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా శానిటేషన్ సిబ్బంది 12 ,13 ,19 వార్డులలో పరిసరాలలో చెత్తా చెదారం రోడ్లు శుభ్రత పిచ్చి మొక్కల తొలగింపు కార్యక్రమాలను జోరుగా నిర్వహించారు. అక్టోబర్ రెండో తేదీ వరకు నిర్వహిస్తున్న పట్టణ స్వచ్ఛత కార్యక్రమాలలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ కోరారు. కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు, స్థానికులు పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు

**జిన్నారం మేజర్ న్యూస్:**

జిన్నారం మున్సిపాలిటీలో ని ప్రతిభ విద్యానికేతన్ హై స్కూల్ లో శనివారం సాంప్రదాయ పూల పండుగ బతుకమ్మ సంబరాలను విద్యార్థులు ఉపాధ్యాయులు, ప్రిన్సిపల్ సార శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు స్వయంగా వివిధ రకాల పుష్పాలతో బతుకమ్మను అందంగా అలంకరించి ఆటపాటలతో బతుకమ్మ ఉత్సవాలను ఆనందభరితంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్రీనివాస్ మాట్లాడుతూ పండుగలు మన సంస్కృతి చరిత్ర వారసత్వానికి ప్రతీకలన్నారు. ప్రతిభా పాఠశాలో విద్యార్థులునిర్వహించిన బతుకమ్మ సంబరాలు పలువురుని విశేషంగా అలరించాయి. కార్యక్రమంలో విద్యార్థులు ,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## పలు పాఠశాలలో బతుకమ్మ సంబరాలు..

**పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్**



మండల కేంద్రమైన పెద్ద శంకరంపేట్ లోని ప్రభుత్వ ప్రైవేటు మడత పాఠశాలలో పాటు మండల పరిధిలోని ఆయా ప్రభుత్వ పాఠశాలలో శనివారం విద్యార్థులు బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు.. ఆయా పాఠశాలలో విద్యార్థులు వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి సంప్రదాయ బద్దంగా బతుకమ్మ ఆటలు ఆడుతూ పాడుతూ సంబరాలు జరుపుకున్నారు... ఈ కార్యక్రమాలలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు.. విద్యార్థులు తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

## నూతనంగా ఎన్నుకోబడిన తెలంగాణ పవర్ డిప్లమా ఇంజనీర్ అసోసియేషన్ సంగారెడ్డి జిల్లా కార్యవర్గానికి ఘనంగా సన్మానం

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



శనివారం సంగారెడ్డి పట్టణంలో గల వైయస్సార్ భవన్ లోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో నూతనంగా ఎన్నుకోబడిన తెలంగాణ పవర్ డిప్లమా ఇంజనీర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రకాష్ జాదవ్ మరియు ప్రధాన కార్యదర్శి సిద్ది రాజ్ కోశాధికారి రాజేశ్వర్ స్వామి అసోసియేట్ కార్యదర్శులుగా మధుసూదన్ రెడ్డి, అశోక్ ను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా బిసిసంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షుడు చిద్రప్ప ప్రభు గౌడ్ గారు మాట్లాడుతూ విద్యుత్ శాఖ ప్రజలకు రాత్రనక పగలనక కష్టపడి ఎంతో సేవలు అందిస్తుందని మరియు ప్రతి పనిలో విద్యుత్ అవసరం ఉంటుందని గాలి నీరు కూడా విద్యుత్ లేకపోతే మనకు రావడంలేదని కాబట్టి విద్యుత్ శాఖ పని తీరును వాళ్ళు చేసే సేవలను ఘనంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోకుల్ కృష్ణ ముఖ్య సలహాదారుడు బసవరాజ్ అడ్వకేట్ జిల్లా అధ్యక్షుడు పట్లోళ్ల మల్లికార్జున్ పాటిల్ ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ స్వామి ముఖ్య సలహాదారులు చంద్రయ్య స్వామి కార్యదర్శి సుధాకర్ గౌడ్ శ్రీనివాస్ గౌలీశ్వర్ మెఫీ జగదీశ్వర్ ఆంజనేయులు చంద్రశేఖర్ మహిళా నాయకురాలు మంగగౌడ్ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**




నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపాలిటీలోని వాగ్దేవి జూనియర్ కళాశాల మరియు ఆచార్య జయశంకర్ డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించిన ప్రెషర్స్ దే కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి విద్యార్థిని తల్లిదండ్రులను దృష్టిలో ఉంచుకొని వారు మంచి విద్యను అభ్యసించాలని కోరుతున్నాను ఎందుకనగా మీ యొక్క తల్లిదండ్రులు మీపై ఎన్నో ఆశలు పెట్టుకొని ఎన్నో నమ్మకాలను పెట్టుకుని జీవిస్తున్నారని మీరు మంచి చదువులు చదివి ఉన్నత స్థాయికి ఎదుగుతారని వారు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారని వారి ఆశలను నీరు గర్చకుండా మంచి ఉజ్వల భవిష్యత్తును పొందాలని ఎమ్మెల్యే అన్నారు కావున ప్రతి ఒక్క విద్యార్థి మంచి విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని చెడు వ్యసనాలకు గాని డ్రగ్స్ లాంటివి జోలికి వెళ్లకుండా మంచి చదువుని చదివి వారి తల్లిదండ్రులకు మరియు చదువు నేర్పిన గురువులకు మంచి పేరు తెచ్చి నారాయణఖేడ్ నియోజకవర్గం పేరును మరిఒక్కసారి నిలబెట్టవలసిందిగా విద్యార్థులకు ఎమ్మెల్యే సంజీవరెడ్డి సూచించారు ఈ కార్యక్రమంలో వారి వెంట కళాశాల ప్రిన్సిపాల్, కళాశాల యొక్క ఉపాధ్యాయులు, మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, న్యాయవాది సంగన్న మాజీ ఎంపిటిసి పండరి రెడ్డి శ్రీకాంత్ రెడ్డి, నరసింహా రెడ్డి, తదితర ముఖ్య నాయకులు విద్యార్దిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# నూతన అంగన్వాడీ భవన శంకుస్థాపన మరియు ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే





**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గం మండల పరిధిలోని చల్లగిద్ద తండాలో శనివారం నూతన అంగన్వాడీ భవన శంకుస్థాపన డ్రైనేజీ కాలువ మరియు ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న నా,ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం భవానీ అమ్మవారి దీక్షదారుల స్వాములతో కలిసి బోగ్ బండర్ కార్యక్రమంలో పాల్గొని భవానీ అమ్మవారినీ దర్శించుకుని నారాయణఖేడ్ ప్రజలు ఎల్లప్పుడూ బాగుండాలని ఆ అమ్మవారిని కోరుకున్న ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డిఈ కార్యక్రమంలో వారి వెంట రాణా ప్రతాప్, రమేష్ చౌహాన్ బంజారా సేవాలాల్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, పండిత్ నాయక్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గురునాథ్, సురేష్ చౌహన్ రాజు,కిషన్,రాజు మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, సంగన్న న్యాయవాది, పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ, శ్రీకాంత్ రెడ్డి,మరియు చల్లగిద్ద తండా ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా బతుకమ్మ వేడుకలు



**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

సదాశివ్ పేట్ రావుస్ ఇంటర్నేషనల్ స్కూల్ లో శనివారం ఘనంగా బతుకమ్మ పండుగ వేడుకలు జరిపారు.విద్యార్థినీలు, మహిళా ఉపాధ్యాయులు, సాంప్రదాయ వస్త్రధారణతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి అందంగా అలంకరించారు. బతుకమ్మ పాటలు పాడుతూ విద్యార్థినీలు నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ వీణాధారి, వైస్ ప్రిన్సిపల్ మంజుల మాట్లాడుతూ బతుకమ్మ పండుగ పర్యావరణాన్ని ఆదరించే పండుగ మరియు ఆచారానికి ప్రతిక అని అన్నారు. ఈ పండుగ తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాలకు అద్దం పట్టే పండుగని అన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు సంస్కృతి, సాంప్రదాయాలను తెలియజేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మానసిక ఉల్లాసంతో పాటు బతుకమ్మ విశిష్టతను విద్యార్థులకు తెలియజేయాలని ఉద్దేశంతోనే బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించామన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు సమాజం పట్ల అవగాహన కల్పించడం కూడా దీని ముఖ్య ఉద్దేశం అన్నారు. విద్యాసంస్థల్లో కులమతాలకు అతీతంగా పండుగలు జరుపుకుంటామని తెలిపారు. తమకు అన్ని విధాలుగా సహకరిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త రేషన్ కార్డులతో పేదల కళ్లలో వెలుగులు

### కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ హరిదాస్ పూర్ మాజీ సర్పంచ్ రేషన్ డీలర్ నర్సింలు

**కొండాపూర్ మేజర్ న్యూస్**



పేదల కళ్లల్లో సంతోషం, ముఖాల్లో వెలుగులు నింపే విధంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ కొనసాగుతోంది. పదేళ్లుగా ఎదురుచూస్తూ "కోటి ఆశలతో" నిరీక్షించిన వేలాది కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ న్యాయం చేస్తూ కొత్త రేషన్ కార్డులు అందజేస్తోంది.మండలంలో కొత్తగా 10,60 కార్డులు ఇప్పటివరకు మండలంలోని అన్ని గ్రామాల్లో కలిపి 13,300 రేషన్ కార్డులు ఉండగా, తాజాగా 10,60 కొత్త కార్డులు మంజూరయ్యాయి. రేషన్ కార్డుల ప్రక్రియ నిరవధికంగా కొనసాగుతోందని కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి హరిదాస్ పూర్ మాజీ సర్పంచ్, రేషన్ డీలర్ నర్సింలు తెలిపారు. అప్లికేషన్ ప్రక్రియ సులభం రేషన్ కార్డు పొందాలనుకునే వారు మీ సేవ కేంద్రాలు ఆన్లైన్ దరఖాస్తు చేసుకొని రెవెన్యూ కార్యాలయంలో అందజేయాలని. తెలియని వారికి ఆయా గ్రామాల రేషన్ డీలర్లు, కాంగ్రెస్ నాయకులు సహకరిస్తారని చెప్పారు.

రేషన్ కార్డు సంక్షేమ పథకాలకు ద్వారం రేషన్ కార్డు ద్వారా ప్రభుత్వంచే అందజేయబడే సన్న బియ్యం పంపిణీ, 10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్య భీమా, అనేక సంక్షేమ పథకాలకు అర్హత లభిస్తుందని తెలిపారు.

గత ప్రభుత్వ వైఫల్యం ప్రస్తుత ప్రభుత్వ న్యాయం గత 10 సంవత్సరాలుగా ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయని పూర్వ ప్రభుత్వ వైఫల్యాన్ని గుర్తు చేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ పేదల పక్షాన నిలిచి వారి ఆశల్ని నెరవేర్చిందని పేర్కొన్నారు.దసరా కానుక ఇందిరమ్మ చీరలు త్వరలో త్వరలో మహిళా మణులకు ఇందిరమ్మ చీరల పంపిణీ జరగనుందని, తెలిపారు.

# హాస్టల్స్ పరిశీలించిన మండల విద్యాధికారి

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**



జిల్లా కలెక్టర్ ఆదేశం మేరకు శనివారం రోజున సదాశివపేట మండలంలోని బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ రెసిడెన్షియల్, కేజీబీవీ,మహాత్మ జ్యోతిరావు పూలే (బాలికల) హాస్టళ్లను సదాశివపేట మండల స్పెషల్ ఆఫీసర్ అంబదాస్,ఎంపీడీవో లక్ష్మి, మున్సిపల్ కమిషనర్ శివాజీ లతో కలిసి పరిశీలించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. హాస్టల్లో ఉన్న భవనాల పైకప్పులను,తరగతి గదులను,వంట గదిని, ఆర్వో ప్లాంట్స్ లను, శౌచాలయాలను మరియు పాఠశాలల పరిసరాలను పరిశీలన చేయడం జరిగిందని మండల విద్యాధికారి తెలిపారు.మండల స్పెషల్ ఆఫీసర్ అంబాదాస్ హాస్టల్ వార్డెన్ లకు,ఎస్.ఓలకు తగ్గు సూచనలు చేస్తూ,ఏ విధమైన ఇబ్బందులు ఉన్న అధికారుల దృష్టికి తీసుకువచ్చినట్లయితే, సమస్యలను త్వరితగతిన పరిష్కారం చేయడానికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.

# ఘనంగా బతుకమ్మ పండగ సంబరాలు.




**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

స్థానిక జీనియస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ లో రాష్ట్ర పండుగ అయినటువంటి బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించినారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా %×జణూ-జణూూ% శ్రీమతి చంద్రకళ విచ్చేసి బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను మరియు పూల యొక్క ఔషధ గుణాలను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు చేసిన దాండియా నృత్యాలు మరియు బతుకమ్మ పాటలు అందర్నీ అలరించారు. ఈ కార్యక్రమంలో స్కూలు వైస్ చైర్మన్ కూచి శ్రీనివాస్, కరస్పాండెంట్ రఘువర్ధన్ రెడ్డి, డైరెక్టర్ అమరేందర్ రెడ్డి ప్రిన్సిపాల్ ప్రీతి ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వైభవంగా బతుకమ్మ సంబరాలు

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సంగారెడ్డి లోని సెయింట్ పీటర్స్ పాఠశాలలో తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా జరుపుకునే బతుకమ్మ పండుగ సంబరాలు ముందస్తుగా పాఠశాల యాజమాన్యం కోలాహలంగా నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా విద్యార్థులు మరియు మహిళా ఉపాధ్యాయులు కూడా ఎంతో ముచ్చటగా ఆటపాటలతో కన్నుల పండుగగా బతుకమ్మ సంబరాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రవికుమార్ రెడ్డి మరియు ఉపాధ్యాయులు పాల్గొని ఈ సంబరాలను విజయవంతం చేశారు.

# డివిజన్ స్థాయి సమీక్ష సమావేశం

## ఉత్తమ సేవ ప్రతిభ అవార్డ్ అందజేస్తున్న డీఎస్పీ నరేందర్ గౌడ్



**తూప్రాన్ : మేజర్ న్యూస్**

తూప్రాన్ సబ్ డివిజన్ పరిధిలో ప్రతి నెలా సర్కిల్ వారీగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ సిబ్బందిని శనివారం డివిజన్ స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించిన డీఎస్పీ నరేందర్ గౌడ్, సత్కరించి అవార్డులను అందజేశారు. పోలీసులను మరింత ప్రోత్సహించాలని కార్యక్రమాన్ని నిరంతరంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా పోలీస్ సిబ్బందిలో కృషి, నిబద్ధతకు గుర్తింపు లభిస్తూ మరింత ప్రోత్సాహం లభిస్తోందని అన్నారు. ఈ నెలలో జరిగిన లోక్ అదాలత్ కార్యక్రమంలో విశేష ప్రతిభ కనబరిచిన కోర్టు కానిస్టేబుళ్లను డీఎస్పీ తూప్రాన్ ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. తూప్రాన్ సర్కిల్ పరిధి తూప్రాన్ పోలీస్ స్టేషన్ కోర్టు కానిస్టేబుల్ నాగరాజు, రామాయంపేట సర్కిల్ పరిది నార్సింగి పోలీస్ స్టేషన్ కోర్టు కానిస్టేబుల్ సాయి బాబా, నర్సాపూర్ సర్కిల్ పరిధి నర్సాపూర్ పోలీస్ స్టేషన్ కోర్టు కానిస్టేబుల్ హరి బాబు లకు అవార్డులు అందజేసి అభినందించారు. లోక్ అదాలత్‌లో కేసులు వేగవంతంగా పరిష్కరించడానికి, సంబంధిత పత్రాలు సమయాను సారం సమర్పించడంలో, న్యాయ ప్రక్రియను సాఫీగా కొనసాగించడంలో ఈ కానిస్టేబుళ్లు చూపిన కృషిని డీఎస్పీ ప్రశంసించారు. ఈ సందర్భంగా డీఎస్పీ నరేందర్ గౌడ్ మాట్లాడుతూ మన పోలీస్ సిబ్బందిలోని కృషి, శ్రమ, నిబద్ధత వలన ప్రజలకు సమయానుసారం సేవలు అందుతున్నాయన్నారు. ఇలాంటి ఉత్తమ ప్రతిభ కలిగిన సిబ్బంది స్ఫూర్తిగా నిలుస్తారన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాగే కృషి చేసి మరిన్ని విజయాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ సి.ఐ రంగ కృష్ణ, రామాయంపేట సిఐ వెంకటం ాజుగౌడ్, నర్సాపూర్ సిఐ జాన్ రెడ్డి , తూప్రాన్ ఎస్సై శివానందం తో పాటు తూప్రాన్ సబ్ డివిజన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యవసాయదారులకు పనిముట్లు అందజేత




**గజ్వేల్, మేజర్ న్యూస్ :**

సిద్ధిపేట జిల్లా కొమరవెల్లి మండలం, కిష్టంపేట గ్రామంలో త్రినేత్ర ఫౌండేషన్ చైర్మన్ బాలరాజ్ భారతి దంపతుల ఆధ్వర్యంలో, భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి, భారతీయ వరి పరిశోధన సంస్థ, వ్యవసాయ , రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ సౌజన్యంతో దాదాపు 100 మంది ఎస్సీ రైతులకు స్ప్రే మిషన్లు, మట్టి పరీక్ష కిట్టు అందజేశారు. ఈ సందర్భంగా త్రినేత్ర ఫౌండేషన్ చైర్మన్ బాలరాజ్ భారతి దంపతులు మాట్లాడుతూ, రైతు బాగుంటే దేశం బాగుంటుంది అని, రైతు సంక్షేమం కోసం భారత ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ వారి సౌజన్యంతో త్రినేత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతులకు అండగా నిలిచే చక్కటి కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు దారం గురువారెడ్డి, కుడిక్యాల రాములు,, బిజెపి మహిళా నాయకురాలు స్వరూప, నాయకులు సత్యం, గిరీష్ రెడ్డి, రఘువీరారెడ్డి, స్థానిక నాయకులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు

# నేర్చుకోవడం నిరంతర ప్రక్రియ

**మేజర్ న్యూస్, నంగునూరు -**

నేర్చుకోవడం అనేది జీవితాంతం జరిగే ప్రక్రియ అని, విద్యార్థులు దానిని నిరంతరం కొనసాగించాలని అమెరికాలోని ఎన్వీడియా కంపెనీ ప్రిన్సిపల్ ఇంజనీర్ గంప బాలకిషన్ గుప్తా సూచించారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం రాజగోపాలపేటలోని సిద్ధిపేట ప్రభుత్వ పాలిటెక్నిక్ లో 2024-25 సంవత్సరంలో డిప్లొమా ఉత్తీర్ణులైన విద్యార్థులకు శనివారం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అమెరికాలోని ఎన్వీడియా కంపెనీ ప్రిన్సిపల్ ఇంజనీర్ గంప బాలకిషన్ గుప్తా పాల్గొని విద్యార్థులకు డిప్లొమా పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృత్తి జీవితంలో ఎంత పెద్ద సమస్య వచ్చినా, కష్టమైనా దాన్ని ఎదుర్కొని పరిష్కార మార్గాలు కనుక్కోవాలని తెలిపారు. ప్రతికూల ఆలోచనలు విడిచిపెట్టి సానుకూల దృక్పథంతో ముందకు సాగాలని చెప్పారు. అనంతరం విద్యార్థులు కెరీర్ కు సంబంధించి అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ అలుగోజు గోవర్ధన్ రాష్ట్ర స్థాయి సృజన టెక్ ఫెస్ట్ లో మొదటి స్థానాన్ని సాధించిన ఎలక్ట్రానిక్స్ విద్యార్థులను, రాష్ట్ర స్థాయి పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు అభినవ్, షహబాజ్, రాజు, రామకృష్ణ, పాతూరి శ్రీనివాస రెడ్డి, కమాల్ అహ్మద్, రాజమౌళి, కవిత, వైదేహి, విజయ్ కుమార్, శ్రీనివాస్, సంతోష్ రెడ్డి, దీపిక, నవీన్, కిషోర్ పాల్గొన్నారు.




# ఇందిరమ్మ ఇండ్లను నిర్మాణాలు వేగవంతం చేయాలి

**మద్దూరు/మేజర్ న్యూస్....**



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోని మరమ్మత్తు పనులను త్వరగా పూర్తి చేయాలని సిద్దిపేట జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి (సీఈవో) రమేష్ అధికారులను ఆదేశించారు. శనివారం మండల కేంద్రంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు మద్దూర్ లద్నూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో జరుగుతున్న మరమ్మత్తు పనులను ఆయన పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవసరమైన మౌలిక వసతులను కల్పించాలన్నారు. పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని పనులలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సూపరిండెంట్ రమణ, ఎంపీడీవో సోమిశెట్టి రామ్మోహన్, ఎంపీ ఓ గద్ద వెంకటేశ్వర్లు, హౌసింగ్ ఏఈ సహాని, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛభారత్ కార్యక్రమం



**కుకునూరుపల్లి,మేజర్ న్యూస్...**

స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా కుకునూరుపల్లి మండలం మాత్ పల్లి గ్రామంలో మండల బిజెపి నాయకుల ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాల పరిసర ప్రాంతాల్లో శుభ్రం చేసి స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.జెసిబి సహాయంతో భూమిని చదును చేసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు అనుముల సంపత్ రెడ్డి,బిజెపి ప్రధాన కార్యదర్శి బోనాల రాజు మాట్లాడుతూ ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉండి ప్రజల యొక్క అవసరాలను తీరుస్తూ గ్రామంలోని స్వచ్ఛభారత్ మార్చాలని నరేంద్ర మోడీ పిలుపుమేరకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొని పరిసరాలన్నీ శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఎంతో మంచి ఆలోచనతో ప్రారంభించిన స్వచ్ఛభారత్ ను ప్రతి ఒక్కరూ విజయవంతం చేసి సీజనల్ వ్యాధులకు దూరంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈసాల నవీన్ కుమార్ రెడ్డమైన లింగం రెడ్డమైన నాగరాజు ప్రేమ్ కుమార్ రెడ్డి రాజశేఖర్ స్వామి నరేష్ రెడ్డి భూషణం నాగరాజులు పాల్గొన్నారు.

# నిందితుని రిమాండ్

**మార్కుక్ మేజర్ న్యూస్:**

ఇరు వర్గాల మధ్య జరిగిన గొడవ మహిళ మృతి చెందిన సంఘటన పాములపర్తి గ్రామంలో చోటుచేసుకుంది . సీఐ మహేందర్ రెడ్డి ఎస్ఐ దామోదర్ తెలిపిన వివరాల ప్రకారం, పాములపర్తి గ్రామానికి చెందిన కొండి ఎల్లమ్మపై అదే గ్రామనికి చెందిన అయ్యనోళ్ళ భూపాల్ కొద్ది రోజుల క్రితం గొడవలో ఆమెను తోసివేయడంతో కడుపులో తీవ్ర గాయాలు అయ్యాయి. చికిత్స పొందుతూ ఎల్లమ్మ రెండు రోజుల క్రితం మృతిచెందింది. ఈ ఘటనపై మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు పూర్తి చేసి, నిందితుడు అయ్యనోళ్ళ భూపాల్ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ మహేందర్ రెడ్డి తెలిపారు.



# రెవెన్యూ వ్యవస్థను నిర్వీర్యం చేసిన చరిత్ర గత పాలకులదే..

- ప్రజా పాలనలో రెవెన్యూ వ్యవస్థకు పూర్వ వైభవం...
- అంకిత భావంతో జీపివోలు పని చేయాలనీ హితవు..
- పోతారెడ్డి పేట జీపివో కి సన్మానము చేసిన కాంగ్రెస్ నాయకులు..



**దుబ్బాక మేజర్ న్యూస్:**

రెవెన్యూ వ్యవస్థను భ్రష్టు పట్టించిన చరిత్ర గత బిఆర్ఎస్ పాలకులదేనని జిల్లా డిసిసి కార్యదర్శి ఏలూరి కమలాకర్ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా రెవెన్యూ గ్రామ పంచాయతీలకు జిపిఓ లను కేటాయించడం పట్ల హర్షం వ్యక్తంచేశారు. అక్బర్ పేట భూంపల్లి మండల పరిధిలోని పోతరెడ్డి పేట గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి గ్రామాల్లో తిరిగి రెవెన్యూ వ్యవస్థ ను పునరుద్దరణ చేయడానికి కృషి చేయడం సంతోషకరమన్నారు. ఈ వ్యవస్థ వల్ల అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. గత పాలకులు గ్రామాల్లో బ్రిటిష్ కాలం నాటి నుండి నేటి వరకు వారు తరతరాలుగా పని చేస్తున్న మాస్కుర్ ( వి ఆర్ ఏ ) వ్యవస్థను రద్దు చేసిన చరిత్ర వారికే దక్కుతుందన్నారు. గ్రామాల్లో ఏ సమాచారం కావాలన్నా అధికారులు మొదట వీరినే అడిగితెలుసుకునే పరిస్థితి ఉండేదన్నారు. సీఎం చొరవతో మళ్ళీ రెవిన్యూ గ్రామ పంచాయితీలకు పూర్వ వైభవం తీసుకొచ్చారని, జీపీవో లు విధుల్లో ఎలాంటి తప్పిదాలు లేకుండా గత తప్పిదాలు పునరావృతం కాకుండా ప్రజలకు అందుబాటులో ఉండి నిష్పక్షపాతంగా సేవలు అందించాలని కోరారు. అనంతరం నూతనంగా పోతారెడ్డి పేటకి జీపివో గా నియామకమైన యాదగిరి కి శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ మాజీ కార్యదర్శి జిల్లా మైనార్టీ విభాగం జనరల్ సెక్రెటరీ హైమద్ కమిటీ సభ్యులు మార్చి స్వామి సీనియర్ నాయకులు బోయిని పరుశురాములు మాస్తి సిద్ధిరాములు మైదారి కిషోర్ మహిపాల్ యాదవ్ కర్రోల్ల చిన్న కాళిదాస్ ఉప్పరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకోవాలి..



**దుబ్బాక మేజర్ న్యూస్:**

దుబ్బాక నియోజక వర్గం మిరుదొడ్డి మండల పరిధిలోని మల్లుపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో సరస్వతి విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎస్ ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకయ్య. ఈ సందర్భంగా చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ సరస్వతి విగ్రహలతో పాటు భారత దేశ మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలు చదువుల తల్లి సావిత్రి బాయి పూలే విగ్రహాలను సైతం పాఠశాల అవరణలో పెట్టాలని కోరారు.ప్రవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యా బోధన చేయాలన్నారు.కుల మతాలకు అతీతంగా వుండాలని తరగతి గదే విద్యార్థుల భవిష్యత్ నిర్మిస్తుందని చెప్పిన అబ్దుల్ కలామ్ మాటలను ఎప్పటికి గుర్తుంచుకొవాలన్నారు.డాక్టర్ బి.అర్.అంబేద్కర్ తన బార్య,పిల్లలను కోల్పోయి అణగారిన వర్గాల కోసం జీవితాన్ని త్యాగం చేశాడని గుర్తు చేశారు.భారత రాజ్యాంగాన్ని కాపాడుకొవాలన్నారు. డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ మహిళలకు, దళిత బహుజనులకు చదువును నిరకారించిన దేశంలో మొట్టమొదటి సారి సావిత్రి బాయి సంకెళ్ళ ను తెంచి మహిళలకు,దళిత బహుజనులకు చదువు నేర్పిన మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే విగ్రహాలను పెట్టాలని దాతాలను కోరారు.విద్య వెలుగులు నింపుతుందని అజ్ఞానమనే చీకట్లను పారద్రోలుతుం దన్నారు. దేశం శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధి చెందుతున్న తరుణంలో మంత్రాలు దయ్యం తదితర మూఢనమ్మకాలను పాటించవద్దని కోరారు.ప్రభుత్వ బడులలో క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు వున్నందున పిల్లలను ప్రభుత్వ బడిలో చెర్పించి ప్రభుత్వ బడులను బతికిచ్చుకొవాలని కోరారు.సరస్వతి విగ్రహ దాత వెంకటేశం చారి,సర్వతి దంపతులను రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కివెంకటయ్య ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రధాన రహదారి కి సిసి రోడ్డు మంజూరు చేయించాలని తాజా మాజీ సర్పంచ్ సిద్ది భూపతి భారతి కొరగా చైర్మన్ నిధులను మంజూరు చెయిస్తానని హమి ఇచ్చారు. ఈ కార్యక్రమం చైర్మన్ వెంకటయ్య తో పాటు జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయిలు చంద్ర శేఖర్ రెడ్డి తెలుగు ఉపాధ్యాయులు రాజు,మండల మాజీ ప్రజా ప్రతినిధులు తుమ్మల బాల్ రాజ్ బాపురెడ్డి గ్రామ నాయకులు నర్సింహ్మారెడ్డి బాల కిష్టయ్య, చంద్రం తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి కబడ్డీ శిక్షణ శిబిరంప్రారంభం

**, మార్కుక్ మేజర్ న్యూస్:**

జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కబడ్డీ శిక్షణ శిబిరం శుక్రవారం మర్కుక్ మండలం ఎర్రవల్లి గ్రామంలోని ఫంక్షన్ హాల్‌లో ఘనంగా ప్రారంభించారు. వారం రోజులపాటు కొనసాగే ఈ శిబిరం 19 నుంచి 24 సెప్టెంబర్ వరకు జరగనున్నాయని అసోసియేషన్ అధ్యక్షుడు ఇన్ సంతోష్ గుప్త తెలిపారు. శిక్షణ అనంతరం క్రీడాకారులు ఈ నెల 25 నుండి 28 వరకు నిజాంబాద్‌లో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నారన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు ఎన్సీ సంతోష్ గుప్తా, ప్రధాన కార్యదర్శి కుంటనోళ్ల శివకుమార్ మాట్లాడుతూ భవిష్యత్ కబడ్డీ తారలను తీర్చిదిద్దే



లక్ష్యంతో ఎర్రవల్లిలో జిల్లా స్థాయి కబడ్డీ శిక్షణ శిబిరం ప్రారంభమైందని సిద్దిపేట జిల్లా పేరును రాష్ట్ర జాతీయ స్థాయిలో నిలబెట్టాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో కోశాధికారి కుంట సత్యం, సంయుక్త కార్యదర్శులు మహేష్, యాదగిరి, బాలకృష్ణతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు మాజీ సర్పంచ్ భాగ్య బిక్షపతి, మాజీ ఎంపిటిసి ధనలక్ష్మి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కమ్మరి బాలరాజు, మాజీ విడిసి కమిటీ చైర్మన్ వి.కృష్ణారెడ్డి, జిల్లా త్వైఖండో అసోసియేషన్ అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చింతకాయల స్వామి యువకులు, క్రీడాకారు లు పాల్గొన్నారు.

# న్యాయవాదులపై జరిపిన దాడికి మద్దతుగా న్యాయవాదుల నిరసన..

**దుబ్బాక మేజర్ న్యూస్:**



న్యాయవాదులపై జరిపిన అమానుష దాడులను ఖండిస్తూ శుక్రవారం రోజున దుబ్బాక కోర్టు న్యాయవాదులు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువారం రోజున న్యాయవాదులు అనీల్ కుమార్ బోగ. బీసం సాయి కుమార్ ల పై జరిగిన అమానుష దాడులను ఖండిస్తూ నిరసనగా దుబ్బాక కోర్టు న్యాయవాదులు విధులను బహిష్కరించారు. వారు మాట్లాడుతూ ఇటీవల న్యాయవాదుల పై ఎన్నో దాడులు జరిగాయని ఆరోపించారు. ప్రస్తుతం నాగర్ కర్నూలు లో బీసం. సాయి కుమార్. మెట్రో పొలిటన్ కోర్టు క్రిమినల్ న్యాయవాది హనుమాన్ నాయక్. అదే విధంగా సంగారెడ్డిలో నిరహార దీక్ష చేస్తున్న న్యాయవాదులు బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణు వర్ధన్ రెడ్డిని అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నమన్నారు. సమాజంలో బాధితులకోసం చట్టాలను రక్షించడం కోసం రాజ్యాంగాన్ని కాపాడుకోవడం కోసం నిరంతరం కృషి చేస్తున్నా న్యాయవాదులకోసం ఒక్క చట్టం లేకపోవడం శోచనీయమన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వానిదేనని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల బార్ అసోసియేషన్ ల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమములో న్యాయవాదులు మంతూరి సత్యనారాయణ దుబ్బాక బార్ అసోసియేషన్ అధ్యక్షులు సంజీవరెడ్డి ఉపాధ్యక్షులు ప్రతాప్ రెడ్డి సెక్రటరీ అశోక్ న్యాయవాదులు నాగరాజు చెంద్రయ్య కనకయ్య భాస్కర్ రెడ్డి వెంకటేష్ కాస్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చాలి....

**మద్దూర్/మేజర్ న్యూస్....**

ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సుందరగిరి భాస్కర్ ఆధ్వర్యంలో దూల్మిట్ట గ్రామపంచాయతీ కార్యాలయం ముందు శనివారం వృద్ధులు, వితంతులు, వికలాంగులు, ఒంటరి మహిళ, చేనేత, గొంగడి నేత, కల్లుగీత, బీడీ కార్మికులతో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నెరవేర్చాలని కోరుతూ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు దూల్మిట్ట గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని చేపట్టి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని పంచాయతీ కార్యదర్శి అందించడం జరిగిందన్నారు. ఎన్నికల ముందు వృద్ధులకు వితంతువులకు ఒంటరి మహిళా చేనేత కల్లుగీత బీడీ కార్మికులకు 2000 రూపాయల నుండి 4000 వరకు పెంచుతామని వికలాంగులకు 4000 నుండి 6000 పెంచుతామని ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దశలవారీగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు వికలాంగులు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు చేనేత బీడీ కల్లుగీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజ్ఞాపూర్ ఊర చెరువు ముంపుకు శాశ్వత పరిష్కారం చూపాలి

- బిజెపి నాయకులు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్
- గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్
- గజ్వేల్ పట్టణ ప్రధాన రోడ్డు, పలు కాలనీలు, హాస్పిటల్స్ ముంపుకు బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్లే




**గజ్వేల్ మేజర్ న్యూస్**

గజ్వేల్ పట్టణంలో ప్రజ్ఞాపూర్ ఊర చెరువు కాలువలను మూసి వేయడం వలన పలు కాలనీలు, హాస్పిటల్స్ ముంపుకు గురవడం జరుగుతుంది. ఈ సమస్యకు సిద్ధిపేట జిల్లా కలెక్టర్, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ శ్రీ పార్థేశ్వర దేవాలయం కాలనీ వాసులకు మద్దతుగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిజెపి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు మెయిన్ రోడ్డుపై బైఠాయించి నిరసన, ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ లు మాట్లాడుతూ... ఈ వరద సమస్యపై సిద్ధిపేట జిల్లా కలెక్టర్ కి ప్రజావాణిలో వినతి సమర్పించిన వారం రోజులు గడుస్తున్న ఇలాంటి చర్యలు చేపట్టలేదు అన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల ప్రభుత్వాలు ఉన్నప్పుడు చేసిన నిర్లక్ష్యం వల్లనే నేడు గజ్వేల్ పట్టణ ప్రధాన రోడ్డు మరియు పలు కాలనీలు, హాస్పిటల్స్ ముంపుకు గురికావడం జరుగుతుందన్నారు. గతంలో ఇరిగేషన్ శాఖ తరపున కాలువలను మూసిన వారి పై చర్యలు తీసుకుంటామని చెప్పినా వంటేరు ప్రతాప్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీలో చేరగానే గత నీటి ప్రధాని శాఖ మంత్రి హరీష్ రావు ఆ విషయాన్ని గాలికి వదిలేశారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి వెంచర్ కోసం కాల్వలను కూడిపడం వలనే ఈ యొక్క దుస్థితి వచ్చింది అన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ సిద్ధిపేట జిల్లా అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి కబ్జాల వల్లనే తూప్రాన్ రోడ్ ముంపుకు గురి కావడం జరిగిందన్నారు. గజ్వేల్ సమస్యలపై పరిష్కారం చెపుతారని నమ్మకంతో కెసిఆర్ ని గజ్వేల్ ప్రజలు గెలిపించి అసెంబ్లీకి పంపిస్తే పదేన్లుగా ముఖ్యమంత్రిగా ఉన్న ఎటువంటి చర్యలు తీసుకపోగా నేడు గజ్వేల్ వైపు కూడ చూడకపోవడం శోచనీయమన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అన్న సమస్యల పరిష్కారానికి దారి చూపిస్తుంది అని అనుకుంటే కాంగ్రెస్ పార్టీ గ్రూపుల కుమ్ములాటలకు తప్ప ప్రజా సమస్యలపై చిత్తశుద్ధి లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు ఈ యొక్క సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలని మున్సిపల్ అధికారులు కాలువల పునరుద్ధరణకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేనియెలలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమానికి దిగుతామని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సిద్ధిపేట జిల్లా ఉపాధ్యక్షులు కుడిక్యాల రాములు, టెలికాం బోర్డు మెంబర్ కమ్మరి శ్రీను, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు నత్తి శివకుమార్, బిజెపి జిల్లా నాయకులు జిల్లా రమేష్, చేప్యాల వెంకట్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు సుభాష్ చంద్రబోస్, రామచంద్ర చారి, గజ్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దురి నరసింహ, పట్టణ ఉపాధ్యక్షులు వడ్డేపల్లి ప్రసాద్, పట్టణ కార్యదర్శి చిక్కుడు ప్రసాద్, సీనియర్ నాయకులు నాగు ముదిరాజ్, ఐల మహేందర్, కొలుపుల నరేందర్, కాశమైన సందీప్, కోటే స్వామి, నిరంజన్ రెడ్డి, ఎల్ల మధు, గడియారం రాజేశ్వరి చారి, కాళ్ల సాయి, తిప్పతి నరేష్, చిక్కుడు సాయి, అభినాష్ చారి, పార్థేశ్వర కాలనీవాసులు, ఏ బి సి చిల్డ్రన్ మరియు యశస్వి ఆర్థోపెటిక్ హాస్పిటల్ యాజమాన్యం, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చేర్యాలలో అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేయండి



**చేర్యాల :**

చేర్యాల పట్టణ కేంద్రంలో అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేసి చేర్యాల ప్రాంతానికి న్యాయం చేయాలని కోరుతూ సిపిఐ చేర్యాల మండలం కమిటీ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని జిల్లా రెవెన్యూ అధికారి నాగమణికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందే అశోక్ మాట్లాడుతూ. తాలూకా, నియోజకవర్గ కేంద్రంగా మున్సిపాలిటీగా ఉండి చరిత్ర కలిగినటువంటి ప్రాంతమైన చేర్యాల పట్టణ కేంద్రంలో ప్రజల అత్యవసర సేవలో భాగమైన అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేసి చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి, ధూల్మిట్ట మండలాల ప్రజలకు న్యాయం చేయాలన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రానికి సుమారు 40 కిలోమీటర్ల నుంచి అగ్నిమాపక వాహనం రావాలంటే గంట సమయం పడుతుందని, సరైన సమయానికి సంఘటన స్థలానికి చేరుకోలేక విలువైన ప్రాణ, ఆస్తి నష్టం జరిగి ప్రజలు ఎంతో నష్టపోయిన సంఘటనలు అనేకం ఉన్నాయని అన్నారు. ఈ ప్రాంత ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని యుద్ధ ప్రాతిపదికన చేర్యాల పట్టణంలో అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఈ ప్రాంతానికి న్యాయం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, మండల సహాయ కార్యదర్శి కత్తుల భాస్కర్ రెడ్డి, కోశాధికారి నంగి కనకయ్య, మండల కమిటీ సభ్యులు రిక్కల మహిపాల్ రెడ్డి, పోనుగోటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కొమ్మూరిని కలిసిన కాంగ్రెస్ నాయకులు.....

**మద్దూర్/మేజర్ న్యూస్....**

మద్దూరు మండలంలోని గాగిలాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బోయిని శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా శనివారం కాంగ్రెస్ పార్టీ జనగామ డిసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కొమ్మూరు ప్రతాప్ రెడ్డి జిల్లా నాయకులు బోయిని శ్రీనివాస్ కు శాలువా కప్పి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట యూత్ కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్ మాజీ ప్రధాన కార్యదర్శి మారెళ్ళ భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మద్దూరు మండల ఉపాధ్యక్షులు ముస్త్యాల మనోహర్, పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలు అనురాధకు సన్మానం

**మద్దూర్/మేజర్ న్యూస్....**

మద్దూరు మండలంలోని గాగిల్లాపూర్ గ్రామ ఎంపీ యుపిఎస్ పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న అనురాధ ఇటీవల మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు అందుకోవడం జరిగింది. శనివారం పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరిప్రసాద్ పేరెంట్స్ కమిటీ మీటింగ్ నిర్వహించారు. మీటింగ్ అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు అందుకున్న అనురాధను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ విద్యార్థులకు ఉత్తమ సేవల అందించి రాబోవు రోజుల్లో మరిన్ని ఉత్తమ అవార్డు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## జిన్నారం, గడ్డపోతారం లయన్స్ క్లబ్ కార్యవర్గం ఎన్నిక

**జిన్నారం మేజర్ న్యూస్:**




జిన్నారం,గడ్డపోతారం మున్సిపాలిటీల లయన్స్ క్లబ్ కమిటీలను శనివారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిన్నారం, గడ్డపోతారం మున్సిపాలిటీల పరిధిలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి లయన్స్ క్లబ్ డిస్టిక్ గవర్నర్ అమర్నాథ్ ముఖ్య అతిథిగా హాజరై కార్యవర్గాన్ని ఎన్నిక చేశారు. జిన్నారం మున్సిపల్ లయన్స్ క్లబ్ చైర్మన్ గా వడ్ల ఆనంద్ చారి, గడ్డపోతారం మున్సిపల్ లయన్స్ క్లబ్ చైర్మన్గా మాజీ సర్పంచ్ పులిగిల్ల ప్రకాశం చారి లను నియమించారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్లు వారి సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. కాగా కమిటీ సెక్రటరీగా గంగు రమేష్ కోశాధికారిగా, ప్రభాకర్ రెడ్డి ఉపాధ్యక్షుడిగా ,కరుణ సాగర్ రెడ్డిలు ఎన్నికయ్యారు. క్లబ్ ద్వారా విస్తృత సేవా కార్యక్రమాలను చేపడుతూ అభివృద్ధికి కృషి చేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో నర్సాపూర్ లయన్స్ క్లబ్ స్నేహబంధు చైర్మన్ రాఘవేంద్రరావు, జనరల్ సెక్రెటరీ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం కు ఆహ్వాన పత్రిక అందజేత

**గజ్వేల్, మేజర్ న్యూస్ :**

ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యా సరస్వతి శరన్నవరాత్ర మహోత్సవాలు ఈ నెల 22 వ తేదీన ప్రారంభం కానుండగా, శనివారం రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా మంత్రిని అమ్మవారి శేష వస్త్రంతో సత్కరించి ప్రసాదాలు అందజేశారు. కాగా ఈ నెల 29వ తేదీ మూల నక్షత్ర విశేష పూజలో పాల్గొననున్నట్లు మంత్రి పొన్న%శీ% ప్రభాకర్ స్పష్టం చేశారు.



# ఎంఆర్ఎఫ్ పరిశ్రమలో అధికార కే పి ఎస్ యూనియన్ అడ్వైజర్ గా ఎన్నికైన టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్



సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం లో గల ఎంఆర్ఎఫ్ పరిశ్రమలో అధికార యూనియన్ కె పి ఎస్ యూనియన్ అడ్వైజర్ గా టీజీఐఐసీ చైర్మన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి ని ఎన్నుకోవడం జరిగింది. శనివారం యాజమాన్యంతో అడ్వైజర్ ఇంట్రడక్షన్ మీటింగ్ లో పాల్గొనటానికి తూర్పు నిర్మల జగ్గారెడ్డి పరిశ్రమకు రావటం జరిగింది.. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు కొత్త గొల్ల చంద్రశేఖర్ మరియు యూనియన్ నాయకులు అలాగే యాజమాన్యం ఘనంగా స్వాగతం పలకడం జరిగింది.. పరిచయ కార్యక్రమం అనంతరం యూనియన్ అధ్యక్షులు కొత్త గొల్ల చంద్రశేఖర్ మరియు యూనియన్ సభ్యులు కార్మికుల గురించి పలు సమస్యలను వారితో చర్చించడం జరిగింది. అన్ని సమస్యలపై సానుకూలంగా స్పందించి యాజమాన్యంతో మాట్లాడడానికి సమస్యల పరిష్కారానికి నా వంతు సహకారాన్ని పూర్తిగా అందిస్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెదక్ ప్లాంట్ జనరల్ మేనేజర్ సిభూశాం మరియు %భావీ% సుధాకర్ %ఎ=% రామకృష్ణ మిగతా స్టాఫ్ అలాగే యూనియన్ ప్రధాన కార్యదర్శి %దీ% మల్లేశం మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ నారాయణ విష్ణు పటేల్ మిగతా యూనియన్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# కాంగ్రెస్ తోనే సుపరిపాలన సాధ్యం

కౌడిపల్లి మేజర్ న్యూస్ :



కౌడిపల్లి బీఆర్ఎస్ పార్టీలో చేరింది నలుగురు సామాన్య కార్యకర్తలు అయితే పార్టీలో 60 మంది చేరారని చెప్పుకోవడం బీఆర్ఎస్ నాయకుల అసత్య ప్రచారానికి నిదర్శనమని కాంగ్రెస్ పార్టీ నాయకులు మండిపడ్డారు. శనివారం మండల కేంద్రమైన కౌడిపల్లి లో విలేకరుల సమావేశంలో నాయకులు మాటూరి శాఖయ్య, దేవులపల్లి రాములు మాట్లాడుతూమండల పరిధి దేవులపల్లి గ్రామ నుంచి శుక్రవారం బీఆర్ఎస్ పార్టీలో నలుగురు సామాన్య కార్యకర్తలు చేరితే దాన్ని బీఆర్ఎస్ పార్టీ నాయకులు భూతద్దంలో చూపెట్టి అసత్య ప్రచారాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. చేరింది నలుగురు అయితే 60 మందిని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. బిఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారాలు మానుకోవాలని హెచ్చరించారు. సునీత రెడ్డి కౌడిపల్లి మండలంలో కావాలని తరచూ ధర్నాలు చేపట్టడం ఎంతవరకు సమంజసం అన్నారు. ఎవరి హయాంలో పవర్ బూస్టర్ ఇక్కడి నుండి తరలి వెళ్ళిందో ఎవరి పట్టుదలతో తిరిగి కౌడిపల్లికి చేరిందో గుర్తు ఎరగాలని అన్నారు. సునీత రెడ్డి ధర్నా చేస్తే కేవలం రెండు రోజుల్లో హర్యానా రాష్ట్రం నుండి కౌడిపల్లి కి చేరుకుంటుందని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం నచ్చకనే ప్రజలు ఎన్నికల్లో గుణపాఠం చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నుకుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బడుగు బలహీన వర్గాల కోసం అహర్నిశలు కృషి చేస్తూ బృహత్తర సంక్షేమ పథకాలను ప్రతి గడపకు అందిస్తున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడపాక లచ్చయ్య, మాజీ అధ్యక్షుడు సత్య గౌడ్, పోచయ్య, సత్యనారాయణ, కిష్టయ్య, నర్సింలు దేవులపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కౌడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బతుకమ్మ సంబరాలు

కౌడిపల్లి మేజర్ న్యూస్



మండల కేంద్రమైన ప్రభుత్వ ఉన్నత పాఠశాల తో పాటు మండల పరిధిలోని ఆయా ప్రభుత్వ పాఠశాలలో శనివారం విద్యార్థులు బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. ఆయా పాఠశాలలో విద్యార్థులు వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి సంప్రదాయ బద్ధంగా బతుకమ్మ ఆటలు ఆడుతూ పాడుతూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమాలలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా బతుకమ్మ పండగ సంబరాలు

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్



ఎంపీ యుపిఎస్ ఇప్పేపల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో ముందస్తుగా బతుకమ్మ పండుగ సంబరాలను విద్యార్థులు ఉపాధ్యాయులు ఘనంగా జరుపుకోవడం జరిగింది. రేపటి నుండి విద్యాసంస్థలకు దసరా సెలవులు ఇవ్వడంతో బతుకమ్మ సంబరాలను ఆటపాటలతో బతుకమ్మ పూలను అందంగా పేర్చి గౌరీ బతుకమ్మలను నీళ్లలో విడిచి పెట్టడం జరిగింది, ఈయొక్క కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శాంత కుమార్, ఉపాధ్యాయులు నిమ్మల కిష్టయ్య, ఉర్దూ మీడియం ఉపాధ్యాయులు ఆస్మాఫరత్ పాల్గొని, విద్యార్థులతో పాటు ఆటపాటలతో బతుకమ్మ సంబరాలతో సందడి చేయడం జరిగింది.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బతుకమ్మ పండుగ సంబరాలు

పుల్కల్ మేజర్ న్యూస్



పుల్కల్ మండల పరిధిలోని ముది మాణిక్యం గ్రామంలో శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని లు బతుకమ్మ పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు తీరు తీరు పువ్వులతో ఆటపాటలతో పాటు బతుకమ్మ పాటలు పాడుతూ ఆటలు ఆడారు తొమ్మిది రోజులుగా బతుకమ్మ అలంకరిస్తారు పసుపు కుంకుమలతో పూజిస్తారు బతుకమ్మ సంబరాలు విద్యార్థులు చేయడంతో ముదిమాణిక్యం గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాధవరెడ్డి, ఉపాధ్యాయులు అజిత్ ప్రసాద్, శ్రావణ్ కుమార్, కిషన్, అశోక్ ,ఆనందం, శ్రీనివాస్ గౌడ్ ,లావణ్య ,యామిని, సరస్వతి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్ మున్సిపాలిటీలో స్వేచ్ఛత ర్యాలీ

తూప్రాన్ : మేజర్ న్యూస్

తూప్రాన్ మున్సిపాలిటీ పట్టణంలోని స్వేచ్ఛత ర్యాలీ శనివారం నిర్వహించారు, మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి, ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నంత పాఠశాల నుంచి ర్యాలీగా బయలుదేరి పట్టణంలోని ర్యాలీగా తిరిగి స్వేచ్ఛ తప్పై అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి మాట్లాడుతూ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని మరియు ప్లాస్టిక్ వినియోగంపై అవగాహన కల్పించారు, అలాగే ప్రతి ఇంటి ముందు ఉన్న చెత్తను తీసి చెత్తబుట్టలే వేసి తడి చెత్త పొడి చెత్త వేరు చేసి మున్సిపాలిటీ చెత్త బండిలో వెయ్యాలని ఇంటి చుట్టూ ప్రతి ఒక్కరూ శుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యంగా ఉంటారని ఆయన పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో ఎంఈఓ సత్యనారాయణ ఉపాధ్యాయులు,విద్యార్థులు మున్సిపల్ సిబ్బంది టౌన్ ప్లానింగ్ దుర్గయ్య , మధు, బాలకృష్ణ, విష్ణు, వినోద్, ఇర్ఫాన్, వార్డ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు,